ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

శుక్రవారం | 12-06-2026 | పేజీలు : 16

## "ఓటును హక్కుగా కాపాడుకోవాలి"

**- మంత్రి వివేక్ వెంకటస్వామి**



మందమర్రి, జూన్ 11 (విజన్ ఆంధ్ర) : ప్రతి ఒక్కరు తమ ఓటును హక్కుగా కాపాడుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే,కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి అన్నారు. సార్ ముసుగులో ఓట్ల తొలగింపును తిప్పి కొట్టాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. గురువారం క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దె రాగడి ప్రైవేట్ ఫంక్షన్ హాల్ వేదికగా ఓటర్ల ప్రత్యేక సవరణ జాబితా (సార్) పై బూత్ లెవల్ ఏజెంట్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశంలో సెట్టింగ్ స్థానాల్లో ప్రతిపక్ష పార్టీలను బలహీనపరిచే ఉద్దేశంతోనే బీజేపీ ప్రభుత్వం ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు చేస్తుందని మంత్రి వివేక్,ఎంపీ వంశీకృష్ణ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,బూత్ లెవల్ ఏజెంట్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ చేతుల మీదుగా దళిత రత్న అవార్డు



బెల్లంపల్లి జూన్ 11 విజన్ ఆంధ్ర తాండూర్ మండలం కాని పేట గ్రామానికి చెందిన దళిత ఆదివాసీ బహుజన చైతన్య వేదిక రాష్ట్ర కార్యదర్శి గొర్లపల్లి వెంకటేష్‌కు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక దళిత రత్న అవార్డును ప్రదానం చేసింది. దళిత, గిరిజనుల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలను గుర్తించి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు.

గురువారం చెన్నూరులోని క్యాంపు కార్యాలయంలో కార్మిక శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా వెంకటేష్ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి శాలువాతో సత్కరించి అభినందించారు. అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని, భవిష్యత్‌లో మరింత సేవా కార్యక్రమాలు చేపడతానని వెంకటేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో దళిత ఆదివాసీ బహుజన చైతన్య వేదిక రాష్ట్ర ప్రచార కార్యదర్శి పర్స శ్రీనివాస్, గోమాస రాజలింగు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు మెరుగైన వాతావరణం కల్పించడమే లక్ష్యం



- హుస్నాబాద్ బస్టాండ్ తనిఖీ చేసిన మంత్రి పొన్నం ఆర్టిసి ఎండి నాగిరెడ్డి
- వర్షాకాలంలో బస్టాండ్ ముంపుకు సమస్యకు శాశ్వత పరిష్కారం
- బస్ స్టేషన్ ఆధునీకికరించి పెద్ద షాపింగ్ మాల్ తలపించే విధంగా అభివృద్ధి చేస్తాం

5 పేజీలో...

## మల్కాజిగిరిలో మహిళ హత్య కేసు చేదించిన పోలీసులు

**గంటల్లోనే ప్రధాన నిందితుడి అరెస్ట్ - పిస్టల్, తూటాలు, కత్తులు స్వాధీనం**



9 పేజీలో...

## నల్గొండ జిల్లా స్థాయి సన్నాహక సమావేశం

10 పేజీలో...

## రాపిడ్ రెస్క్యూ టీం భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



7 పేజీలో...

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

## - ఎడిఎ కరుణశ్రీ...



కారేపల్లి,జూన్ 11 (విజన్ ఆంధ్ర) నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎడిఎ కరుణశ్రీ అన్నారు. గురువారం సింగరేణి మండల పరిధిలో గల విత్తనాల దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. రైతులకు డీలర్లు విధిగా బిల్లులు ఇవ్వాలని తెలిపారు.సీతారాంపురం,అప్పాయి గూడెం గ్రామాలలో రైతులకు ఎల్ నినోపై అవగాహన కల్పించారు.ఎక్కువ నీటిని వినియోగించే పంటలైన వరి,మిరప పంటలకు బదులుగా.. ఆరుతడి పంటలైన నూనె గింజ పంటలు, పప్పుధాన్యాలు,తృణ ధాన్యాల సాగు చేయాలని సూచించారు.భూమిలో సరిపడ తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలు విత్తుకోవాలని, లైసెన్స్ పొందిన విత్తన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, ఎవరైనా ఊరిలో తిరిగి విత్తనాలు అమ్మితే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా,డిఏపి కి ప్రత్యామ్నాయంగా నానో డిఏపి వాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భట్టు అశోక్ కుమార్,ఏఈఓలు బి.నరేష్,ఎస్.కె.మున్నీ తదితరులు ఉన్నారు.

## కారేపల్లి మండల సర్వేయర్ గా వినయ్ కుమార్....



కారేపల్లి,జూన్ 11(విజన్ ఆంధ్ర): కారేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం సర్వేయర్ గా ఈ.వినయ్ కుమార్ గురువారం కారేపల్లి మండలానికి బదిలీపై వచ్చారు.మండల తాసిల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లును కలిసి జాయినింగ్ లెటర్ అందజేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నుండి వినయ్ కుమార్ కారేపల్లి మండల సర్వేయర్ గా వచ్చారు.వినయ్ కుమార్ గతంలో అన్నపురెడ్డిపల్లి కొత్తగూడెం మండల తాసిల్దార్ కార్యాలయాలలో పనిచేసినట్లు తెలిపారు.మండల ప్రజలకు సంబంధించిన సర్వే కార్యక్రమాలను మండల తాసిల్దార్ కు తెలియపరిస్తే వారి ఆదేశాల మేరకు అట్టి భూములను సర్వే చేయటానికి తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## ఉదార స్వభావాన్ని చాటుకున్న ఉపాధ్యాయుడు




కుకునూరుపల్లి, జూన్ 11,విజన్ ఆంధ్ర : కొండపాక బాలుర ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న నల్రా భాస్కర్ రెడ్డి పిల్లల పట్ల తనకున్న ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగ పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు విరాళంగా సైకిళ్ళు పంపిణి చేసినట్లు ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంచాల నవీన, ఉపాధ్యాయులు శ్రీలత, అశోక్, తిరుపతి, సాబీర్ హుస్సేన్, బాలకిషన్ తదితరులు పాల్గొని, భాస్కర్ రెడ్డిని అభినందించారు.

# “రెస్క్యూ చేయాల్సిన వాళ్లే రిస్కులో పడ్డారు”

## - టవర్ వ్యాన్ స్టాండ్ విరగడంతో ప్రమాదం
## - ఒకరికి షోల్డర్ డ్యామేజ్,మరొకరికి స్వల్ప గాయాలు



మందమర్రి, జూన్ 11 (విజన్ ఆంధ్ర) : అత్యవసర పరిస్థితుల్లో రెస్క్యూ చేయాల్సిన వాళ్లే ఇప్పుడు అసలు రిస్కులో పడ్డారు. ఎలాంటి సంబంధం లేని పనికి ఇద్దరు రెస్క్యూ ఏఆర్టీపిలను పంపించి ప్రమాదానికి కారకులు అయ్యారు సింగరేణి అధికారులు. పూర్తి వివరాల్లోకి వస్తే మందమర్రి ఏరియాలోని సింగరేణి కాసిపేట గని వద్ద గురువారం ఉదయం చెట్ల కొమ్మలను తొలగించేందుకు వచ్చిన రెస్క్యూ ఏఆర్టీపిలు టవర్ వ్యాన్ స్టాండ్ ఒక్కసారిగా విరిగి పోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పై నుంచి కింద పడిన మహేష్ కు షోల్డర్ డ్యామేజ్ కాగా తిరుమల్ రావుకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న అధికారులు,రెస్క్యూ ఇంచార్జ్ రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాద విషయం బయట పడకుండా ఉండేందుకు అక్కడి ఉద్యోగులకు స్ట్రిట్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తుంది. ప్రమాదంలో గాయాలైన మహేష్ కు మెరుగైన చికిత్స అందించేందుకు హైదరాబాద్ రిఫర్ చేశారు. ఇలా సంబంధం లేని పనులకు పంపిస్తూ కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సింగరేణి అధికారులపై శాఖ పరమైన చర్యలు ఉన్నతాధికారులు తీసుకోవాలని పలువురు కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

లిఅధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదాలులి

సింగరేణి వ్యాప్తంగా వివిధ విభాగాలలో పని చేస్తున్న కార్మికులకు సంబంధం లేని పనులకు అధికారులు పంపిస్తూ ప్రమాదాలకు కారకులు అవుతున్నారన్న వాదనలు కార్మికుల నుంచి వ్యక్తమవుతున్నాయి. కార్మికులు తప్పు చేస్తే అధికారులు చర్యలు తీసుకుంటారు కానీ అధికారులు తప్పు చేస్తే మాత్రం ఉన్నత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా కింది స్థాయి కార్మికులను బలి చేస్తున్నారు. ప్రస్తుతం కాసిపేటలో మైన్స్ రెస్క్యూ రూల్స్ విరుద్ధంగా ఏఆర్టీపి లతో పనులు చేయించారన్న వాదనలు మరింత బలంగా వినిపిస్తున్నాయి. ఏఆర్టీపి లతో అధికారులు ఇలా పనులు చేయించడం తప్పు..? టవర్ వ్యాన్ స్టాండ్ విరిగిపోవడంతో ప్రమాదం జరిగిందని చెప్పడం కూడా తప్పే..? సింగరేణిలో పని చేస్తున్న కార్మికులకు రక్షణ లేదు..? యంత్రాల పర్యవేక్షణ అసలే లేదు..? వీటన్నింటి మూలంగానే సింగరేణిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అయితే సింగరేణి ఉన్నత అధికారులు జరిగిన ప్రమాదంపై ఎలా స్పందిస్తారో,బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# కేజీబీవి పాఠశాలలో అడ్మిషన్ల ప్రారంభం

## కెజీబీవి పాఠశాల ప్రత్యేక అధికారి ఎం భవాని

మల్హర్, జూన్ 11 విజన్ ఆంధ్ర : :మల్హర్ రావు మండలంలోని గాదంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు విద్యాలయ ప్రత్యేక అధికారి శ్రీమతి ఎం. భవాని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం పాఠశాల, ఇంటర్మీడియట్ విభాగాలలో ఖాళీగా ఉన్న సీట్ల వివరాలను ఆమె వెల్లడించారు.ఖాళీగా ఉన్న సీట్ల వివరాలు 6వ తరగతి: 20 సీట్లు7వ తరగతి: 15 సీట్లు8వ తరగతి: 05 సీట్లు 9వ తరగతి: 05 సీట్లుఇంటర్ మొదటి సంవత్సరం (సిఈసి): 25 సీట్లు ఇంటర్ మొదటి సంవత్సరం (ఎంపిహెచ్ డబ్ల్యూ ): 15 సీట్లు ఈ విద్యాలయంలో చేరే విద్యార్థినులకు ఉచిత, సురక్షితమైన హాస్టల్ సౌకర్యంతో పాటు అనుభవజ్ఞులైన, ప్రభుత్వ అర్హతలు కలిగిన ఉపాధ్యాయులచే నాణ్యమైన బోధన అందించబడుతుందని స్పష్టం చేశారు. మల్హర్ రావు మండలం పరిధిలోని తల్లిదండ్రులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ పిల్లలను వెంటనే చేర్పించాలని ఆమె కోరారు.అడ్మిషన్లు మరియు ఇతర వివరాల కొరకు క్రింది ఫోన్ నెంబర్లలో సంప్రదించగలరు: 8106613775, 9676845153, 9704810287.



M. Bhavani, M.A, B.Ed

# ఉప్పరిగూడెం అడవికి పొంచి ఉన్న ముప్పు..



- యథేచ్ఛగా సాగుతున్న అక్రమ చెట్ల నరికివేత
- అటవీశాఖ అధికారుల పర్యవేక్షణ కరువు..
- గ్రామస్తుల్లో తీవ్ర ఆందోళన

చౌటకూర్ జూన్ 11 ( విజన్ ఆంధ్ర ) :- ఒకవైపు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే మరోవైపు అటవీ సంపద అక్రమార్కుల పాలవుతోంది. చౌటకూర్ మండలంలోని ఉప్పరిగూడెం అటవీ ప్రాంతానికి పెద్ద ముప్పు పొంచి ఉంది. ఇక్కడి అడవిలో చెట్లను కొందరు వ్యక్తులు అనుమతులు లేకుండా యథేచ్ఛగా నరికి తరలిస్తున్నారు. అధికారుల నిఘా లోపం కారణంగానే ఈ దందా సాగుతోందని స్థానికులు మండిపడుతున్నారు. గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతం క్రమంగా క్షీణిస్తోంది. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం, ఇంధనం, వ్యవసాయ అవసరాల పేరుతో విలువైన వృక్షాలను విచక్షణారహితంగా నరికేస్తున్నారు. ఈ అక్రమ రవాణా నిరంతరాయంగా సాగుతున్నా, సంబంధిత అటవీశాఖ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడటం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలం ప్రారంభమైన ఈ తరుణంలో భూగర్భ జలాలు పెరగడానికి, నేల కోతను నివారించడానికి ఎంతో కీలకమైన ఈ అడవిని ధ్వంసం చేయడంపై పర్యావరణ ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో పక్షులు, చిన్న జంతువులు, ఔషధ మొక్కలకు నిలయమైన ఈ అడవి అంతరిస్తే.. జీవవైవిధ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం ఒకవైపు మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తుంటే.. ఉన్న అడవిని నరుకుతుండటంపై స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ప్రత్యేక నిఘా పెట్టి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. స్థానిక గ్రామస్తులు పర్యావరణ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే అడవి నాశనమవుతోంది. వెంటనే చర్యలు తీసుకోవాలి. అధికారులు ఇప్పటికైనా నిద్ర మత్తు వీడి ఉప్పరిగూడెం అటవీ సంపదను కాపాడతారో లేదో చూడాలి.

# యువకుడు ఆత్మహత్యాయత్నం

## -108 వాహనం ద్వారా ఆసుపత్రికి తరలింపు



బోనకల్, జూన్ 11 (విజన్ ఆంధ్ర) బోనకల్ మండల పరిధిలో రావినూతల గ్రామానికి చెందిన తాళ్లూరు ప్రసాద్ (29) అనే యువకుడు బుధవారం మద్యం సేవించిన మత్తులో బ్లేడుతో గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు స్థానిక గ్రామ ప్రజల సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు 108 సిబ్బందికి కాల్ చేయగా సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది కోట భానుసహన్,తోటపల్లి రాజేష్ ను మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్

**- ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండ**

**- లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన మున్సిపల్ చైర్మన్**

పెద్ద శంకరంపేట్: జూన్ 11: విజన్ ఆంధ్ర: నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పెద్ద శంకరంపేట్ మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్ పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా గొట్టిముక్కల గ్రామానికి చెందిన కలాలి కృష్ణవేణికి రూ. 40 వేల చెక్కు, తలారి ప్రవీణ్ కుమార్‌కు రూ. 26 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నగేష్ శెట్కార్ మాట్లాడుతూ, ఆపద సమయంలో ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వంముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారాసహాయం అందిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అవసరమైన వారికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జహంగీర్, సంజీవ్ పటేల్, శంకరప్ప, నిరంజప్ప, విజయ్, స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్ర పటానికి పాలాభిషేకం

జన్నారం, జూన్ 11 (విజన్ ఆంధ్ర): ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్ర పటానికి పార్టీ శ్రేణులు పాలాభి షేకం చేశారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా పు ష్కర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం రోజున జన్నారం మండలకేంద్రంలోని ఆంజనే య స్వామి దేవాలయంలో పార్టీ మండల అధ్యక్షు డు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూ జలు నిర్వహించారు. మోదీ నాయకత్వంలో ఈ దేశం సర్వోన్నత స్థాయికి ఎదగాలని స్వామి వారిని కోరుకున్నారు. అనంతరం మోదీ చిత్రపటానికి పా లాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, రాష్ట్ర
నాయకులు అజ్మీరా బద్రినాయక్, కొంతం శంకర య్య, సందవేని పవన్, బెదద గోపాల్, మండల ప్రధాన కార్యదర్శులు ఎరుకల రమేష్



గౌడ్, దేవేం దర్, పోనకల్ ఉప సర్పంచ్ అప్పాల జలపతి, వా ర్డు సభ్యుడు మద్రిపెల్లి అంజన్న, శ్రీరాముల గంగా ధర్, పిట్టా రాజారావు,సంతోష్, పూర్ణ సాయి, నర్స య్య, రాజేందర్, ధర్మరాజు తదితరులు పాల్గొన్నా రు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడేది బీజేపీయే..

**- ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణపై దుష్ప్రచారం మానుకోవాలి..**

**- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు**



కుకునూరుపల్లి, జూన్ 11,విజన్ ఆంధ్ర: ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా తప్పుడు ప్రచారం చేస్తున్నాయని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రక్రియను రాజకీయ లబ్ధి కోసం వక్రీకరించడం సరికాదన్నారు. గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలం మాత్ పల్లి ప్రైవేట్ రిసార్ట్ లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రసంగించారు. మాట్లాడుతూ 1952 నుంచి 2022 వరకు దేశవ్యాప్తంగా దాదాపు పది సార్లు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ నిర్వహించబడిందని, ఇది కొత్త అంశం కాదని తెలిపారు. ఓటరు జాబితాల్లో చనిపోయినవారి పేర్లు, ఇతర ప్రాంతాలకు మారినవారి పేర్లు, నకిలీ ఓట్లు, ఒకే వ్యక్తికి పలుచోట్ల ఉన్న ఓటర్ల నమోదులను తొలగించడం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే చర్య అని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా ఇదే విధమైన ఓటరు జాబితా సవరణలు జరిగాయని, అక్కడ బీజేపీ అధికారంలో లేకపోయినా ఈ ప్రక్రియ కొనసాగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, అధికార ప్రతినిధి కప్పర ప్రసాద్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలేష్ గౌడ్‌తో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు గర్నెపల్లి కృష్ణమూర్తి, ఐలయ్య, తడుపునూరు వెంకటేశం, విద్యాసాగర్, లక్ష్మణ్ గౌడ్, మనోహర్ యాదవ్, వెంకట్ రెడ్డి, కుడికెల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి

కోహెడ విజన్ ఆంధ్ర జూన్ 11: కోహెడ మండలంలో తంగళ్లపల్లి గ్రామ శివారులో దాదాపు 23 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ పనులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ ప్రాంతం మొత్తం కలియ తిరిగారు. రాష్ట్రంలోనే నిర్మాణ పురోగతిలో అగ్రస్థానంలో ఉందని 23 ఎకరాల్లో అతి పెద్ద విద్యాసంస్థ నిర్మాణం కావున మంచి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణిత కాల వ్యవధిలో యుద్ధ ప్రతిపాదకన పూర్తి చెయ్యాలని ఈడబ్ల్యూఐడిసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. చుట్టూ కొండల నడుమ పచ్చని చెట్ల మధ్య నిర్మితమవుతున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ రాష్ట్రంలో ఒక రోల్ మెడల్ గా నిలుస్తుందని తెలిపారు. రెవెన్యూ అధికారులు తరుచు పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు.

# ప్రైవేటు పాఠశాలల్లో యూనిఫాం, పుస్తకాలు అమ్మవచ్చా?

**- పుస్తకాలు, యూనిఫామ్ ఎక్కడైనా తీసుకోవాలని నిబంధన ఉన్నప్పటికీ చట్టం ఏం చెబుతుంది**

**- తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు ఎన్ని ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం?**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ప్రతినిధి జూన్ 9 : జూన్ 15న పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులకు స్కూల్ ఫీజు పుస్తకాల కొనుగోలు లాంటి ఇతర ఖర్చులతో ఆర్థికంగా చితికి పోతున్నారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల్లో స్కూల్ క్యాంపస్ లోపల అమ్మడం చట్టవిరుద్ధం బలవంతం చేస్తే నేరమని ప్రభుత్వ చట్టాలు చెబుతున్నాయి. కానీ కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ప్రవేట్ పాఠశాలల్లో యూనిఫామ్ పుస్తకాలు అమ్మడానికి సిద్ధమవుతున్నాయి. అసలు చట్టం ఏం చెపుతుంది సీబీఎస్ఈ, స్టేట్ చట్టం/2018 రూల్ 19.1స్కూల్ యాజమాన్యం కమర్షియల్ కార్యకలాపాలు చేయకూడదు. పుస్తకాలు, యూనిఫాం, షూస్ అమ్మకూడదు అఫిలియేషన్ రద్దు ఆర్టీఈ యాక్ట్ 2009 – సెక్షన్ 28 టీచర్లు, స్కూల్ ప్రైవేట్ ట్యూషన్, అమ్మకాలు చేయకూడదు ఫైన్ మరియు చర్యలు ఉంటాయి. తెలంగాణ ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం నిర్దిష్ట షాప్‌లోనే కొనాలని బలవంతం చేయకూడదు విద్యాధికారి స్కూల్ రికగ్నిషన్ రద్దు చేయొచ్చని చట్టాలు చెబుతున్నాయి. సీపీసీఆర్ గైడలైన్స్ 2023 తల్లిదండ్రులపై ఆర్థిక భారం వేయకూడదు. స్కూల్‌లో కౌంటర్ పెట్టకూడదు చైల్డ్ రైట్స్ కేసు ఉంటుంది. క్యాంపస్ లోపల అమ్మకం స్కూల్ ఆఫీస్‌లో, క్లాస్‌లో బుక్స్/యూనిఫాం అమ్మడం యాజమాన్యం చెప్పిన షాప్ లోనే చెప్పడం,కమీషన్ తీసుకోవడం,షాప్ వాళ్ల దగ్గర నుండి స్కూల్ కమీషన్ తీసుకుని విద్యార్థులకు అంటగట్టడం ఎంఆర్పి కంటే ఎక్కువ ప్రింట్ రేట్ కంటే ఎక్కువ రేటుకు అమ్మడం నేరం లీగల్గా చర్యలు తీసుకోవచ్చు. పాత పుస్తకాలను వాడవచ్చని స్కూల్ యూనిఫాం షూ టై బెల్టులు ఎక్కడైనా తీసుకోవచ్చని రూల్స్ చెబుతున్న ప్రైవేట్ పాఠశాలలు మాత్రం ఖచ్చితంగా పుస్తకాలు తీసుకోవాలని నిబంధనలు పెడుతున్నాయి. గతంలో ఇలాంటి చర్యలపై ఫిర్యాదులు వస్తే జిల్లా కలెక్టర్ విచారణ జరిపి ప్రైవేట్ పాఠశాలలపై జరిమానా విధించిన దాఖలాలు కూడా ఉన్నాయి. ప్రతి సంవత్సరం విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థుల



తల్లిదండ్రులు ఎన్ని ఫిర్యాదులు చేసినప్పటికీ, ప్రవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో అమ్ముతున్నారని మండల విద్యాధికారుల కార్యాలయాల ముందు ప్రైవేట్ పాఠశాలల ముందు ధర్నాలు చేసినప్పటికీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నప్పుడు అధికారులు వచ్చి పుస్తకాలను సీజ్ చేసినారు కాని చర్యలు మాత్రం తీసుకోవడంలో శూన్యమని బలమైన ఆరోపణలు ఉన్నాయి? ఇప్పటికైనా జిల్లా, మండల విద్యాధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలల్లో అన్ని వసతులు ఉన్నాయా రూమ్స్ ప్రకారం నడుస్తున్నాయా లేదా పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థులకు తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## జిల్లా కేంద్రంలో వంద పడకల ఆసుపత్రిలో సదరం క్యాంపు



భూపాలపల్లి జిల్లా జూన్ 11 (విజన్ ఆంధ్ర )జిల్లా లో ఉన్న వికలాంగుల కు సంబందించి స్లాబ్ బుక్ చేసుకున్నవారు. జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి వంద పడకల ఆసుపత్రి లో సదరన్ క్యాంపు నిర్వహించారు. వినికిడి,కంటి చూపు, శారీరక వికలాంగుల పరీక్ష నిర్వహించడం జరిగింది. వారికీ సంబందించిన శారీరక అవయవాల పర్సెంటెజిని బట్టి వారికీ సదరన్ సెర్టిఫికెట్ అందజేస్తామని జిల్లా వైద్యాధికారి తెలియజేయడం జరిగింది.

## మొర్రిగూడ గ్రామంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ క్యాంపు



జన్నారం, జూన్ 11 (విజన్ ఆంధ్ర) : మొర్రిగూడ గ్రామంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ క్యాంపు నిర్వహించారు. జిల్లా టిబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ ఆదేశానుసారం జన్నారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారిణి ఉమాశ్రీ ఆధ్వర్యంలో గురువారం రోజున మండలంలోని మొర్రిగూడెం గ్రామంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించి టిబి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో రెండు వారాలకు మించి జ్వరము ఉన్న వారికి అదేవిధంగా 60 సంవత్సరాల వయసు పైబడిన 110 మందికి ఎక్స్ రేలు 20 మందికి తేమడ పరీక్షలు చేసి మందులు, సూచన లు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాళ్ళ పల్లి విజయ లచ్చన్న. ఎంఎల్ హెచ్ పి పూజ, ఎస్ టిఎస్ సురేష్, హెల్త్ అసిస్టెంట్ పోచయ్య, ఏఎన్ ఎం వసంత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చౌటకూర్ శివారులో కారు బోల్తా.. పలువురికి స్వల్ప గాయాలు



చౌటకూర్, జూన్ 11 ( విజన్ ఆంధ్ర ) :- చౌటకూర్ మండల కేంద్రం శివారులోని జాతీయ రహదారి-161పై గురువారం ఉదయం TS08 GF 7172 నెంబర్ గల కారు అదుపుతప్పి బోల్తాపడిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, నిజామాబాద్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న కారు చౌటకూర్ గ్రామ శివారులోని ఎంపీ డిస్లారి కంపెనీ సమీపంలో అదుపుతప్పి రోడ్డుపై బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులకు స్వల్ప గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న జాతీయ రహదారి అంబులెన్స్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని స్వల్ప గాయల పలైన వక్తులకు ప్రథమ చికిత్స అందించి, తదుపరి చికిత్స కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ప్రాణనష్టం నుండి బయటపడ్డారు.

## పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు కూలి రేట్లు పెంచాలి..

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య..




మరిపెడ,విజన్ ఆంధ్ర : పెరిగిన ధరలకు అనుగుణంగా రెక్కల కష్టం పై ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కార్మికులకు కూలి రేట్లు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్వాల వీరయ్య డిమాండ్ చేశారు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికులు గ్రామ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశంలో సంఘం మండల కార్యదర్శి బాణాల రాజన్న, గుండగాని మధుసూదన్ హాజరు కాగా వీరయ్య కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచడం వల్ల వ్యవసాయ కార్మికులు కొని తినలేని పరిస్థితులలో ఉన్నారని కూలీల కూలీల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని పాలకులు ఇచ్చిన హామీలు భూమి లేని వ్యవసాయ కార్మికులకు ప్రతి ఏట 12 వేల రూపాయలు మహిళలకు 2500 రూపాయలు, గ్రామీణ ఉపాధి హామీ 150 రోజుల పెంపు, రోజు కూలి 400, పట్టణ ప్రాంతాల్లో పనులు కల్పించడం అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు, అలాగే రేకుల ఇండ్లతో జీవనం గడుపుతున్న వ్యవసాయ కార్మికులకు స్లాపు వేసుకోవడానికి మూడు లక్షల రూపాయలు అర్హులైన వారందరికీ పెన్షన్స్ పెంపు తదితర హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాణాల రాజన్న, మండల నాయకులు గుండగాని మధుసూదన్ గ్రామ నాయకులు తాదూరి వీరేంకులు, వ్యవసాయ కూలీల గుంపు మేస్త్రిలు బత్యం వీరన్న ,బత్యం స్వరూప, గాడి పెళ్లి ఉపేంద్ర, దుండి నరసమ్మ, షేక్ సైదులు, షేక్ జానీ, వంగూరు ఎలేంద్ర, ఆలేటి భారతమ్మ, ఉర్లుగొండ పద్మ, కండి రజిత, దుండి ముత్తి లింగమ్మ, అయినాల ఎల్లమ్మ మరియు కూలీలు పాల్గొన్నారు,

## "పిల్లలను ఆటల నుండి దూరం చేయొద్దు"



**- ఆటలు పిల్లల హక్కు.**

**- జూన్11 అంతర్జాతీయ ఆటల దినోత్సవం**

**- రాష్ట్ర చైల్డ్ రైట్స్ ప్రొడక్షన్ ఫోరం ప్రధాన కార్యదర్శి కుమారస్వామి**

తొర్రూరు, జూన్ 11 (విజన్ ఆంధ్ర) : పిల్లల జీవితంలో ఆటలకు ఎంతోప్రాముఖ్యతఉంటుందని, వారు శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా దృఢంగా ఎదగడానికి ఆటలు సంపూర్ణంగా దోహదం చేస్తాయని అందుచేత విద్యాభ్యాసంలో భాగమైన ఆటలను పిల్లలకు దూరం చేయొద్దని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొనికెన కుమారస్వామి సూచించారు. జూన్ 11, "అంతర్జాతీయ ఆటల దినోత్సవం" సందర్భంగా బుధవారం నాడు తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో దొనికెన మాట్లాడుతూ ఆటలు మనసుకు ఉత్సాహాన్ని, శరీరానికి శక్తిని అందిస్తాయని, మైదానాల్లో నేర్చుకునే పాఠాలు తరగతి గదిలో దొరకవని, పుస్తకాల్లోని థియరీలు ప్రాక్టికల్ గా అనుభవించినపుడే పరిపూర్ణమైన జ్ఞానం లభిస్తుందని దొనికెన వివరించారు. పిల్లల దైనందిన కార్యక్రమాల్లో కనీసం రోజుకు ఒక గంట నుండి రెండు గంటల వరకు వారికి నచ్చిన ఆటలు ఆడుకోవడానికి తప్పకుండా అవకాశం ఇవ్వాలని లేనిచో పిల్లలు శారీరకంగా కానీ, మానసికంగా కానీ సక్రమంగా అభివృద్ధి చెందలేరని ఆయన తెలిపారు. పిల్లలు అన్ని విధాలా ఎదిగే క్రమంలో ఆటలు కూడా సహకరిస్తాయని, ఆటలతో పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, సంఘీభావం, సానుకూల దృక్పథం, స్నేహభావం, వ్యక్తిత్వ వికాసం, భావావేశాలను అదుపులో పెట్టుకోవడం లాంటి ఎన్నో మంచి మంచి లక్షణాలతో పాటు శరీరంలోని అన్ని అవయవాలు దృఢత్వంగా, ఆరోగ్యంగా తయారు కావడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని తద్వారా రోగాలబారి నుండి కాపాడుకోవచ్చని కుమారస్వామి సూచించారు. ఆటలతో ఎన్నో రకాల ఉద్యోగ అవకాశాలు కూడా ఉన్నందున ప్రభుత్వం కూడా ఈ దిశగా పగడ్బందీ ప్రణాళికలు, నియంత్రణలు, నియమాలు రచించి, తప్పక అమలు అయ్యేలా చూడాలని, అందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల పాఠశాలల్లో తగిన సౌకర్యాలు, ఏర్పాట్లు, మైదానాలు, కోచ్ లను, క్రీడా పరికరాలను,ఆటవస్తువులను, తదితరసామాగ్రినిఅందుబాటులోఉండునట్లుపర్యవేక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇంతటిప్రాముఖ్యతఉన్నఆటలకు చదువుతో పాటుగా తప్పకుండా అవకాశం ఇవ్వాలని, ఆటలు పిల్లల హక్కని, దానిని ఎవరూ కూడా కాలరాయకూడదని సమాజానికి, విద్యా సంస్థలకు, తల్లిదండ్రులకు, వివిధ వ్యవస్థలకు దొనికెన విజ్ఞప్తి చేశారు.

## సన్న రకం వరి విత్తనాలు అందుబాటులో ఉంచాలి

**- డీఏఓ స్వరూపారాణి**



దౌల్తాబాద్, జూన్ 11(విజన్ ఆంధ్ర): ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సిద్దిపేట జిల్లా వ్యవసాయాధికారి స్వరూపారాణి సంబంధిత అధికారులకు, విత్తనాల డీలర్లకు సూచించారు. గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని పలు విత్తనాలు, ఎరువుల దుకాణాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వరి సాగును ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో అన్ని విత్తనాల డీలర్లు తప్పనిసరిగా తగిన స్థాయిలో సన్న రకం వరి విత్తనాలను నిల్వ ఉంచాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన మేరకు విత్తనాలు అందుబాటులో లేకపోతే తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా అదనపు విత్తనాల సరఫరా కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సన్న రకం వరి పంట సాగు చేసిన రైతులకు ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక ఆదాయం పొందాలని సూచించారు. ఎరువుల విక్రయాలపై కూడా డీఏఓ ప్రత్యేక దృష్టి సారించారు. యూరియా ఎరువులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం తప్పనిసరిగా యాప్ ద్వారా మాత్రమే రైతులకు విక్రయించాలని డీలర్లకు సూచించారు. అలాగే కాంప్లెక్స్ ఎరువులను నిర్ణీత ధరలకే విక్రయించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అధిక ధరలకు అమ్మకాలు జరపరాదని హెచ్చరించారు. ధరల విషయంలో ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులకు నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు అందకుండా వ్యవసాయ శాఖ నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తోందని తెలిపారు. విత్తనాలు, ఎరువుల కొనుగోలు సమయంలో రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు.
ఈ తనిఖీల్లో మండల వ్యవసాయాధికారి సాయికిరణ్ పాల్గొన్నారు.

## పునః ప్రారంభమైన కన్య పాఠశాల

### --ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్రెడ్డి




తాండూరు, జూన్ 11 (విజన్ ఆంధ్ర) తాండూర్ పట్టణంలో 1932లో స్థాపించబడిన చారిత్రాత్మక కన్య పాఠశాల హైస్కూల్ గత మూడు సంవత్సరాలు మూతపడిన పాఠశాలను ట్రస్టు సభ్యులు పాఠశాలను మళ్లీ ఆధునిక హంగులతో పునరుద్ధరించి నర్సరీ నుండి 8వ తరగతి వరకు ఇంగ్లీష్ (మీడియం స్కూల్) పేరుతో గురువారం తాండూరు మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ నీరాజ బాల్రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను మరియు నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధ్యక్షులు కోర్వర్ రాజు, పాఠశాల కరస్పాండెంట్ గోపీచంద్, కమిటీ సభ్యలను చైర్పర్సన్ అభినందించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్‌తో పాటు స్థానిక వార్డు కౌన్సిలర్ డి. శ్రీకాంత్ రెడ్డి, సార్ కన్వీనర్ కర్ణం పురుషోత్తం రావు, కౌన్సిలర్లు అంతర కిరణ్, నాగారం మల్లేశం, జుంటపల్లి వెంకట్, బీసీ సంఘం కన్వీనర్ రాజ్ కుమార్, స్థానిక నాయకులు ప్రలహాద్ కులకర్ణి, ఆనంద్ బాగాడే, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు మెరుగైన వాతావరణం కల్పించడమే లక్ష్యం

**- హుస్నాబాద్ బస్టాండ్ తనిఖీ చేసిన మంత్రి పొన్నం ఆర్టిసి ఎండి నాగిరెడ్డి**

**- వర్షాకాలంలో బస్టాండ్ ముంపుకు సమస్యకు శాశ్వత పరిష్కారం**

**- బస్ స్టేషన్ ఆధునీకికరించి పెద్ద షాపింగ్ మాల్ తలపించే విధంగా అభివృద్ధి చేస్తాం**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూనే 10 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని బస్టాండ్ ని ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి తో కలిసి బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం రోజున పరిశీలించారు. బస్టాండ్ లో ప్రయాణికులతో మాట్లాడి బస్సుల వివరాలు మౌలిక సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోజుకు ముప్పైఐదు వేలకు పైగా ప్రజలు ప్రయాణం చేస్తారని భారీ వర్షానికి వరద ప్రవాహంతో బస్టాండ్ ముంపుకు గురి అవుతుండడంతో తీసుకోవలసిన చర్యలపై, ప్రణాళికలు రూపొందించాలని, బస్టాండ్ వెనుక భాగంలో ఉన్న నాలాను ప్రధాన డ్రైనేజీ వ్యవస్థకు అనుసంధానం చేసేలా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంపై ప్రణాళిక సిద్ధం చేయాలని ఇంజనీర్లను ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ ఎండీకి పలు సూచనలు చేశారు. ప్రయాణికులకు మెరుగైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కాలేజీ టూరిజం మెడికల్ కాలేజీ ఇండస్ట్రియల్ కార్డు ద్వారా అభివృద్ధి జరుగుతుందన్నారు. రెవిన్యూ సోర్స్ అధికంగా ఉన్న బస్టాండ్ దానిని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఖాళీ స్థలాలు వ్యాపార వర్గాల సహకారం లభిస్తే బస్ స్టేషన్ ని అదునికికరించి పెద్ద షాపింగ్ మాల్ తలపించే విధంగా అభివృద్ధి చేస్తామని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తెలిపారు.

**హుస్నాబాద్ కొత్తపల్లి ఫోర్ లైన్ రోడ్లు పరిశీలించిన మంత్రి పొన్నం**

హుస్నాబాద్ నుండి కరీంనగర్ వెళ్లే కొత్తపల్లి రాజీవ్ రహదారి వరకు నిర్మితమవుతున్న ఫోర్ లైన్ రోడ్డు పనులను, రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ పోల్స్ తొలగించి వాటి స్థానంలో నిర్మిస్తున్న విద్యుత్ టవర్స్ పనులను,కల్వర్టులను మంత్రి పరిశీలించారు. ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం ప్యాకేజీ ఒకటి రెండు కింద 163.20 కోట్లు మంజూరు చేసిందని సుందరగిరి పది కిలోమీటర్ల రోడ్లు విస్తరణకు ప్యాకేజీ ఒకటి కింద 86 కోట్లు మంజూరు చేసిందన్నారు. సుందరగిరి నుండి హుస్నాబాద్ ప్యాకేజీ రెండు కింద 77.20 కోట్లు మంజూరు చేసిందన్నారు. రోడ్డు నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం వెంకన్న,పురపాలక సంఘ చైర్ పర్సన్ దండి లక్ష్మి వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, కాంగ్రెస్ నాయకులు చిత్తారి రవీందర్ అక్కు శ్రీనివాస్ వడ్డేపల్లి వెంకటరమణ కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఘన ప్రారంభం

చౌటకూర్, జూన్ 11( విజన్ ఆంధ్ర ):- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు, విద్యా ప్రమాణాల అభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం చౌటకూర్ మండల కేంద్రంలో గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యా ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి పాఠశాల వయస్సు గల పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యాబోధన అందించబడుతోందని చెప్పారు. అలాగే విద్యార్థులకు ప్రభుత్వం తరపున ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని వసతులు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఉంచి వారికి ప్రవేశాలు కల్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక



విలువలు, సామాజిక బాధ్యతలపై కూడా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి విద్యార్థుల నమోదు కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణపై దృష్టి సారించాలి...

### - డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. విద్య..

బోధన్, జూన్ 11(విజన్ ఆంధ్ర) : డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా.విద్య ఆధ్వర్యంలో బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పీహెచ్సి, యూపీహెచ్సి, సిహెచ్సి, వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బందితో గురువారం పట్టణంలోని బస్తీ దవాఖానలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. విద్య మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే మాతా-శిశు ఆరోగ్య కార్యక్రమాల కింద గర్భిణులకు అవసరమైన అన్ని సేవలను వంద శాతం అందించాలన్నారు. గ్రామాల వారీగా మధుమేహం, రక్తపోటు తదితర దీర్ఘకాలిక వ్యాధులు కేసులను మ్యాపింగ్ చేసి, వారికి క్రమం తప్పకుండా మందులు, వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ప్రసవ కేసును వైద్యాధికారులు వ్యక్తిగతంగా పర్యవేక్షించి, తల్లి-శిశువులకు అవసరమైన సేవలు అందించాలన్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం లేదా అలసత్వం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# బాధితులకు భరోసా కల్పించడమే పోలీసుల లక్ష్యం

### -సీపీ అంబర్ కిషోర్ ఝూ

దేవాపూర్, జూన్ 11 విజన్ ఆంధ్ర : ప్రజల ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ నిర్వహించి బాధితులకు నమ్మకం, భరోసా కల్పించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. గురువారం కాసిపేట మండలం దేవాపూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆయన పోలీసు స్టేషన్ పనితీరు, రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించిన సీపీ, రిసెప్షన్, ఐటీ విభాగం సిబ్బంది, ఇతర పోలీసు సిబ్బంది పనితీరును సమీక్షించారు. స్టేషన్ హౌస్ అధికారి ఎస్ఐ గంగారాం వద్ద నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు స్టేషన్‌కు వచ్చే బాధితులు, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని సూచించారు. ప్రతి కానిస్టేబుల్ తమ పరిధిలోని గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని, శాంతిభద్రతల



పరిరక్షణకు కృషి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ పెండింగ్ లేకుండా నిర్వహించాలని సూచించారు. అలాగే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు.

## అమృత్ 2.0 పనుల పురోగతిని పరిశీలించిన, జిల్లా అదనపు కలెక్టర్ (మున్సిపల్ అడ్మిన్) చంద్రయ్య

బెల్లంపల్లి, జూన్ 11 : బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో అమృత్ 2.0 పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్, తో కలిసి, జిల్లా అదనపు కలెక్టర్ (మున్సిపల్ అడ్మిన్) చంద్రయ్య గురువారం పరిశీలించారు.
పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి, ఇప్పటివరకు చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అమృత్ 2.0 ద్వారా ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందనున్నాయని తెలిపారు. పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, నాయకులు కార్మూరి రామచందర్, పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్, దావరమేష్, ఇరిగేషన్ ఆదికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు కళాశాలల్లో 50% ఫీజు రాయితీ

### -టీఎస్ జేయు విజ్ఞప్తి

నిర్మల్ :జూన్ 11:విజన్ ఆంధ్ర. కళాశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జేయు) నిర్మల్ జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు వారు ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారికి మెమోరండం అందజేశారు.
తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జేయు) నిర్మల్ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గురువారం ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి జాదవ్ పరశురాంను కలిసి ఒక మెమోరండంను సమర్పించారు. జర్నలిస్టుల పిల్లల విద్యాభ్యాసానికి అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో ఈ అభ్యర్థన చేసినట్లు వారు పేర్కొన్నారు.
డిఐఈఓ జాదవ్ పరశురాం యూనియన్ నాయకుల అభ్యర్థనను సానుకూలంగా పరిశీలించి, కళాశాల ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ హామీతో జర్నలిస్టుల సంఘాలు సంతృప్తి వ్యక్తం చేశాయి.
డిఐఈఓ వెంటనే స్పందించి, ఫీజు రాయితీకి సంబంధించిన అధికారిక సర్క్యులర్ కాపీని టీఎస్ జేయు నాయకులకు అందజేశారు. ఈ సర్క్యులర్



ద్వారా అర్హులైన విద్యార్థులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.
ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు నిర్మల్ జిల్లా అధ్యక్షులు సిరిగే రమేష్, ఉపాధ్యక్షులు సురేష్, ప్రధాన కార్యదర్శి పొన్నం రాహుల్ గౌడ్, కోశాధికారి మందుల భీమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ రాయితీ జర్నలిస్టుల కుటుంబాలకు కొంతమేర ఆర్థిక ఉపశమనాన్ని అందిస్తుందని భావిస్తున్నారు.

## బాలికల సంరక్షణపై నిబద్ధత ఉన్న మహిళలు దరఖాస్తు చేసుకోవాలి: వార్డెన్ విజయలక్ష్మి

చేవెళ్ల, జూన్ 11 (విజన్ ఆంధ్ర): బాలికల సంరక్షణపై నిబద్ధత కలిగిన అర్హత గల మహిళలు చౌకీదార్ (వాచ్‌మన్) ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహం సిఓడబ్ల్యు వార్డెన్ విజయలక్ష్మి కోరారు. చేవెళ్ల మండల మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో చౌకీదార్ (వాచ్‌మన్) పోస్టు భర్తీకి అర్హులైన మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వసతి గృహంలో నివసిస్తున్న బాలికల భద్రత, సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ అనుభవం కలిగిన మహిళలను నియమించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అవసరమైన విద్యార్హత, అనుభవ పత్రాలతో కలిసి ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు వసతి గృహ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించే, బాలికల సంక్షేమంపై శ్రద్ధ కలిగిన మహిళలకు ఈ ఉద్యోగం మంచి అవకాశంగా ఉంటుందని విజయలక్ష్మి తెలిపారు. అర్హులైన మహిళలు నిర్ణీత గడువులోపు దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు

## కె.టీ.కె ఓ సి 3 ప్రాజెక్ట్‌లో నూతన ఏసి 12 - టన్నుల క్రేన్ ప్రారంభించిన ఏరియా జీఎం

భూపాలపల్లి జిల్లా: 11 జూన్ ( విజన్ ఆంధ్ర ): సింగరేణి భూపాలపల్లి ఏరియాలోని కె. టి. కె ఓసి త్రీ ప్రాజెక్ట్ (రాజ సెక్షన్)లో జనరల్ మేనేజర్ ఎ. రాజేశ్వర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన ఏసీ కంపెనీ 12 టన్నుల క్రేన్‌ను ప్రారంభించారు.
గనుల కార్యకలాపాలను మరింత బలోపేతం చేసి, ఉత్పత్తి, ఉత్పాదకతను పెంపొందించే లక్ష్యంతో ఈ క్రేన్‌ను వినియోగంలోకి తీసుకువచ్చామని . ఈ సందర్భంగా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడారు. ప్రాజెక్ట్ బృందాన్ని , రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అలాగే ప్రాజెక్ట్ నిర్దేశిత లక్ష్యాలను విజయవంతంగా చేరుకోవడానికి అవసరమైన పరికరాలను అందించడం జరుగుతుందని తెలిపారు
ఈ కార్యక్రమంలో వి. రాజారావు (ఇన్‌చార్జ్ ఏరియా ఇంజనీర్), బిక్కుమయ్య (ప్రాజెక్ట్ ఆఫీసర్), రాంబాబు (ప్రాజెక్ట్ మేనేజర్, కేటీకే ఓసి త్రీ ) సంపత్ ( ఓసి ఆపరేషన్స్ మేనేజర్), బి. శ్రీనివాస్ కుమార్ (ప్రాజెక్ట్ ఇంజనీర్)తో పాటు ఇతర అధికారులు, గుర్తింపు



,ప్రాతినిధ్య కార్మిక సంఘాల ప్రతినిధులు, పిట్ సెక్రటరీలు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.
నూతన 12 టన్నుల క్రేన్ ప్రారంభం ప్రాజెక్ట్‌లో కార్యనిర్వహణ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచడంతో పాటు ఉత్పాదకత లక్ష్యాల సాధనకు దోహదపడే మరో ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది.

## హైదరాబాద్‌కు తాగునీటి ముప్పు.. డెడ్ స్టోరేజీకి చేరిన సింగూరు!

చౌటకూర్ జూన్ 11(విజన్ ఆంధ్ర) :- ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు బాగా రెడ్డి ప్రాజెక్ట్ రాజధాని మహానగరమైన హైదరాబాద్-సికింద్రాబాద్ జంటనగరాలకు రాబోయే రోజుల్లో తాగునీటి గండం ఏర్పడే ప్రమాదం కనిపిస్తోంది. పుల్కల్ మండల పరిధిలోని ప్రతిష్ఠాత్మక సింగూరు ప్రాజెక్టు ఆనకట్ట (ాఱఅఆ్రబతీ ఖుఎ) మరమతుల నేపథ్యంలో జలాశయంలోని నిల్వ నీటిని మూడు నెలల క్రితమే దిగువన ఉన్న మంజీర జలాశయం, ఘనపురం ఆనకట్టలకు పూర్తి స్థాయిలో వదిలిపెట్టారు.
ప్రాజెక్టు ప్రధాన గేట్లకు, గోడలకు మరమతు పనులు సాగాలంటే జలాశయంలో నీటి మట్టాన్ని కనిష్ట స్థాయికి తగ్గించక తప్పదని రాష్ట్ర డ్యాం సేఫ్టీ (ఖుఎ ఞఱటవ్ఎ) అధికారుల బృందం స్పష్టమైన సూచనలు చేయడంతో, జలవనరుల శాఖ ఆ మేరకు నీటిని దిగువకు విడుదల చేసింది. దీనివల్ల ప్రస్తుతం సింగూరు జలాశయం దాదాపు డెడ్‌స్టోరేజీ (ఐమఘ ్‌శీతీబ్రవ) మట్టానికి చేరుకుంది. ప్రస్తుతం సింగూరు ప్రాజెక్టులో కేవలం 5.374 టీఎంసీల నీటి నిల్వ మాత్రమే ఉండటం గమనార్హం.
గ్రావిటీ ద్వారా నిలిచిపోనున్న జలాల సరఫరా..
జంటనగరాల తాగునీటి అవసరాల కోసం అనునిత్యం సంగారెడ్డి సమీపంలోని కలబూర్ వద్ద నిర్మించిన మంజీర రిజర్వాయర్ నుండి ఫేజ్-1, ఫేజ్-2ల ద్వారా.. అలాగే సింగూరు ప్రాజెక్టు హెడ్ వర్క్స్ వద్ద నుండి ఫేజ్-3, ఫేజ్-4ల ద్వారా మంజీర జలాలు నిరంతరాయంగా సరఫరా అవుతున్నాయి. అయితే, ప్రస్తుతం జలాశయంలో నీటి మట్టం కనిష్ట స్థాయికి పడిపోవడంతో ఫేజ్-3,

- సింగూరులో నీటి నిల్వలు అడుగంటుతున్నాయి.. నగరానికి తాగునీటి గండం!
- జంటనగరాలకు నీటి హెచ్చరిక.. సింగూరు మరమ్మతులతో సరఫరాపై ప్రభావం
- హైదరాబాద్ దాహం తీర్చేది ఎలా?.. కనిష్ట స్థాయికి పడిపోయిన సింగూరు జలాలు
- సింగూరు ఖాళీ.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో వాటర్ బోర్డు
- ఎల్‌నినో ప్రభావం, సింగూరు మరమ్మతులు.. హైదరాబాద్‌కు డబుల్ టెన్షన్
- తాగునీటి సంక్షోభం ముంచుకొస్తుందా?.. సింగూరులో ఆందోళనకర పరిస్థితి
- హైదరాబాద్‌కు నీటి అలర్ట్.. గ్రావిటీ సరఫరా నిలిచే ప్రమాదం
- హైదరాబాద్‌కు తాగునీటి గండం!



ఫేజ్-4లకు సంబంధించిన ఇన్-టేక్ వెల్ పైప్‌లైన్లకు గ్రావిటీ (సహజ ప్రవాహం) ద్వారా నీరు అందే పరిస్థితి పూర్తిగా తగ్గిపోతుంది.దీనికి తోడుగా ఈ ఏడాది పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన తీవ్రమైన 'ఎల్ నినో' (జుశ్రీ చీఱఅశీ) ప్రభావం వల్ల రాష్ట్రంలో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించింది. ఈ పరిణామాల నేపథ్యంలో వర్షాలు ఆలస్యమైతే హైదరాబాద్ నగరానికి తాగునీటి సరఫరా దెబ్బతినే ప్రమాదం పొంచి ఉంది.
ఎఎఎవతీఖఎఱ ఐతీఅఆఎఱఅఙ ఔఖవతీ ాబఙబజూశ్రీఎ: ప్రత్యామ్నాయాలపై వాటర్ బోర్డు ప్రత్యేక ఏర్పాట్లు
కఠినమైన వేసవికాలాన్ని ఎలాగోలా అధిగమించిన హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (ఎచ్ఎంబీ) అధికారులు, ప్రస్తుత సంక్షోభాన్ని తట్టుకునేందుకు ముందస్తు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. సింగూరు ప్రాజెక్టులో నీటి మట్టం తగ్గినప్పటికీ జంటనగరాలకు నీటి సరఫరాలో కోత పడకుండా ఉండేందుకు ఇన్-టేక్ బావుల వద్ద జలాల పంపింగ్‌కు ప్రత్యేక అత్యవసర ఏర్పాట్లు చేస్తున్నారు.ఇందుకోసం జలాశయం లోపలి భాగాల నుండి భారీ మోటార్లను, విద్యుత్ సబ్‌స్టేషన్ లైన్లను అమర్చి, కృత్రిమంగా నీటిని తోడి పైప్‌లైన్లకు మళ్లించే పనులను వాటర్ బోర్డు ఇంజనీరింగ్ విభాగం యుద్ధప్రాతిపదికన చేపట్టింది. ప్రస్తుతం ఈ పంపింగ్ వ్యవస్థకు సంబంధించిన పనులు క్షేత్రస్థాయిలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వర్షాలు పడి ప్రాజెక్టులోకి కొత్త వరద నీరు వచ్చేంతవరకు ఈ ప్రత్యామ్నాయ పంపింగ్ విధానం ద్వారానే నగర ప్రజల తాగునీటి దాహాన్ని తీర్చనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# బోనకల్ నూతన ఎస్సై మాచినేని రవి కి బిఆర్ఎస్ నాయకుల ఘన సన్మానం

బోనకల్, జూన్ 11( విజన్ ఆంధ్ర) : బోనకల్ పోలీస్ స్టేషన్ నూతన సబ్ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మాచినేని రవిని బోనకల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎస్సై రవి సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. పోలీసు–ప్రజల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని కోరారు. నూతన ఎస్సై మాచినేని రవి మాట్లాడుతూ, చట్ట పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని, ప్రజల సహకారంతో మండలంలో శాంతిభద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, పార ప్రసాద్ , బంధం నాగేశ్వరరావు, వేమూరి ప్రసాద్, కాకాని శ్రీను, నాగరాజు , ఇటుకల శ్రీను, ఉ ద్దండూ, గ్రామ శాఖ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాపిడ్ రెస్క్యూ టీం భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

బెల్లంపల్లి జూన్ 11 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని ఫారెస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాపిడ్ రెస్క్యూ టీం (ఆర్ఆర్‌టీ) నూతన భవనాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రారంభించారు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అడవి జంతువులు మానవ నివాస ప్రాంతాల్లోకి వచ్చినప్పుడు ప్రజల భద్రతతో పాటు వాటి రక్షణ కూడా అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. మనిషి–జంతు ఘర్షణలను తగ్గించడంలో రాపిడ్ రెస్క్యూ టీమ్‌లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రభుత్వం అటవీ సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఈ తరహా సదుపాయాలను మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. అడవి జంతువులకు సంబంధించిన ఘటనలు జరిగినప్పుడు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

ఈకార్యక్రమంలో ఎఫ్‌డీవో విజయ్‌కుమార్, ఎఫ్ఆర్వో పూర్ణచందర్, డీవైఆర్వో గౌరీశంకర్, అటవీశాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిఖని మైన్ కాపర్ వైర్ దొంగతనం కేసులో

# ఏడుగురు నిందితుల అరెస్ట్..

### 10 కిలోల కాపర్ వైర్ స్వాధీనం

బెల్లంపల్లి, జూన్ 11 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంశాంతిఖని మైన్‌లో ఇటీవల జరిగిన కాపర్ వైర్ దొంగతనం కేసును బెల్లంపల్లి టూ టౌన్ పోలీసులు ఛేదించారు.

బెల్లంపల్లి రూరల్ సీఐ హనోకు తెలిపిన వివరాల ప్రకారం, కాపర్ వైర్ పిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బుధవారం మధ్యాహ్నం శాంతిఖని ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ఐ కిరణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద నుంచి 10 కిలోల కాపర్ వైర్ లభించింది.

విచారణలో నిందితులు శాంతిఖని మైన్‌లో కాపర్ వైర్ దొంగిలించి సమీపంలోని చెట్ల పొదల్లో దాచిపెట్టి, తిరిగి తీసుకెళ్లేందుకు వచ్చినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి రిమాండ్‌కు పంపించారు.

పట్టుబడిన నిందితులు మందమర్రి విద్యానగర్‌కు చెందిన వారిగా



గుర్తించారు. వీరిపై రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరో రెండు కేసులు కూడా ఉన్నట్లు వెల్లడైంది.

కేసును ఛేదించి నిందితులను పట్టుకున్న టూ టౌన్ ఎస్ఐ కిరణ్ కుమార్, సీసీఎస్ ఎస్ఐ శిరీష, హెడ్ కానిస్టేబుళ్లు హేమసుందర్, రాజేశ్వర్, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, రాము తదితర సిబ్బందిని బెల్లంపల్లి రూరల్ సీఐ అభినందించారు.

# ఉపాధి హామీ పనుల్లో ఉత్తమ సేవలు

### - ఫీల్డ్ అసిస్టెంట్లు వసంత్, రాజు, నవీన్‌లకు సత్కారం

జహీరాబాద్ జూన్ 11 (విజన్ ఆంధ్ర) : ఝరాసంగం మండలంలోని కుప్పానగర్, బొప్పన్పల్లి, పొటపల్లి గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సమర్థవంతంగా నిర్వహించిన ఫీల్డ్ అసిస్టెంట్లు వసంత్, రాజు, నవీన్‌లను అధికారులు ప్రత్యేకంగా సత్కరించారు. ఉపాధి హామీ కూలీలకు పని కల్పన, పనుల పర్యవేక్షణ, నాణ్యత ప్రమాణాల పరిరక్షణ, కూలీల సంక్షేమం వంటి అంశాల్లో వారు చూపిన అంకితభావం, కృషిని గుర్తించి ఎంపీడీవో మంజుల, ఏపీవో రాజకుమార్ అభినందించారు. కూలీలతో సమన్వయం చేసుకుంటూ పనులను సకాలంలో పూర్తి చేయించడం, హాజరు నమోదులో పారదర్శకత పాటించడం, గ్రామాభివృద్ధి పనుల అమలులో చురుకైన పాత్ర పోషించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వసంత్, రాజు, నవీన్‌లకు రివార్డులు అందజేసి ఘనంగా సత్కరించారు. గ్రామాభివృద్ధి కోసం కష్టపడి పనిచేస్తున్న సిబ్బందికి



ఇలాంటి ప్రోత్సాహకాలు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తాయని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సేవలు అందిస్తూ గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. వసంత్, నవీన్‌లకు లభించిన ఈ గుర్తింపుపై గ్రామ ప్రజలు, ఉపాధి హామీ కూలీలు, సహచర సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# శిథిల భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు.. ప్రాణాలను పణంగా పెట్టి విధులు!

**- వర్షం వస్తే పశువైద్యశాలలో జలపాతం..**

**- తహసీల్దార్ కార్యాలయం కూలిపోతుందేమోనన్న భయం**

**- శిథిల భవనాల్లో ప్రభుత్వ పాలన!**

**- మరో ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది..?**

మర్పల్లి, జూన్ 11 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల దుస్థితి రోజురోజుకు ఆందోళనకరంగా మారుతోంది. గత శనివారం మండల కేంద్రంలో ఎస్సీ కార్పొరేషన్ దుకాణ సముదాయంలో టిఫిన్ సెంటర్ ప్రమాదం జరిగిన నేపథ్యంలో మండలంలోని శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మర్పల్లి ప్రభుత్వ పశువైద్యశాల భవనం అత్యంత దయనీయ స్థితిలో ఉంది. వర్షం పడితే భవనం మొత్తం నీరు కారుతుండటంతో ఆసుపత్రిలో నిల్వ ఉంచిన మందులు తడిసి పాడవుతున్నాయి. పశువులకు వైద్యం అందించేందుకు సరైన వసతులు లేకపోవడంతో రైతులు, పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భవనం శిథిలావస్థలో ఉండటంతో అధికారులు, సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని విధులు నిర్వహిస్తున్న పరిస్థితి నెలకొంది. అదేవిధంగా మండల తహసీల్దార్ కార్యాలయం కూడా పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. గోడలకు పగుళ్లు ఏర్పడి, పైకప్పు బలహీనపడటంతో ఎప్పుడు కూలిపోతుందోనన్న భయం ఉద్యోగులను వెంటాడుతోంది. నిత్యం తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలు కూడా భయాందోళనలకు గురవుతున్నారు. పాత ఎంపీడీవో కార్యాలయం, ఆర్ అండ్ బి కార్యాలయం శిథిలవస్థలో ఉన్నాయి. ప్రభుత్వ కార్యాలయాల పరిస్థితిపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ప్రమాదకర భవనాలను ఖాళీ చేయించి తాత్కాలికంగా ప్రత్యామ్నాయ భవనాల్లో కార్యాలయాలను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కొత్త భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే మరో ప్రమాదం జరిగే అవకాశాలు లేకపోలేదని స్థానికులు





## పాఠశాలల్లో శానిటేషన్ పనులు

ముధోల్:11జూన్:విజన్ ఆంధ్ర ముధోల్ : మండల కేంద్రమైన ముధోల్ లోని కస్తూర్బా గాంధీ, మైనారిటీ వెల్ఫేర్ పాఠశాల తోపాటు ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శానిటేషన్ పనులు కొనసాగుతున్నాయి. గురువారం పనులను ఎంపీవో శివకుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ఈనెల 15 నుండి పాఠశాలలు పున:ప్రారంభం కానునందున పాఠశాలల పరిసరాలలో పిచ్చి మొక్కలు,పేరుకుపోయిన చెత్త చెదారం, పారిశుద్ధ్య లోపించకుండా గ్రామపంచాయతీ కార్మికులచే ముమ్మరంగా పరిశుభ్ర పనులను చేస్తున్నామన్నారు. అవసరమైన పాఠశాలలో దోమల బెడద కోసం దోమల పిచికారి, బ్లీచింగ్ పౌడర్ వేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం దృశ్య అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈయన వెంట ఈవో అన్వర్ ఆలీ ఉన్నారు

## పంచాయతీ కార్మికుని కుటుంబానికి వార్డు సభ్యుల ఆర్థిక సహాయం



మల్హార్, జూన్ 11 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామ పంచాయతీ కార్మికుడు ఇందారపు రాజయ్య వడదెబ్బ తగిలి మరణించగా, ఆయన దశదిన కర్మ కార్యక్రమానికి గురువారం తాడిచెర్ల లోని వార్డు సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ గాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం రాజయ్య కుటుంబానికి వార్డు సభ్యులు భరోసాగ రూ 21,000 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ... రాజయ్య మరణం గ్రామ పంచాయతీకి, గ్రామానికి తీరని లోటని కొనియాడారు. విధి నిర్వహణలో ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, వార్డు సభ్యులు ఇందారపు చంద్రయ్య, తిర్రి అశోక్ గౌడ్, పైడాకుల దేవేంద్ర సమ్మయ్య, మేనం సంగీత రాకేష్, కామ బాపు, ఇందరపు సారయ్య, యండి పర్విన బేగం, కొత్తగొల్ల వనమ్మ రాజయ్య, చల్లా మహేందర్, నిరంజన్ రావు, నారమల్ల రాజేశ్వరి పోచయ్య పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# !! మానవసేవే మాధవ సేవ !!

**- ఎఫ్‌సీఎన్ ఆశ్రమంలో పద్మ శేష సాయి రాజు జన్మదిన వేడుకలు.**

**- ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం.**



నందిగామ: జూన్ 11(విజన్ ఆంధ్ర న్యూస్): మానవసేవే మాధవసేవ అనే నినాదంతో సమాజ సేవలో ముందుంటున్న ప్రముఖ వ్యాపారవేత్త, ఎస్‌బీఐ రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ పద్మ శేష సాయి రాజు తన 78వ జన్మదినాన్ని అత్యంత నిరాడంబరంగా, సేవా కార్యక్రమాలతో జరుపుకున్నారు.గురువారం నందిగామ మండలంలోని ఎఫ్‌సీఎన్ వృద్ధాశ్రమంలో జరిగిన ఈ వేడుకల్లో సాయి రాజు దంపతులు పాల్గొన్నారు.ఆశ్రమ నిర్వాహకులు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సాయి రాజు - రమామణి దంపతులు స్వయంగా వృద్ధులకు అన్నదానాన్ని వడ్డించి, తమ ఉదారతను చాటుకున్నారు.ఈ సందర్భంగా పద్మ శేష సాయి రాజు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలను కేకులు కోసి,ఆడంబరంగా జరుపుకోవడం కంటే, తోటి మనుషులకు, ముఖ్యంగా ఆశ్రయంలో ఉన్న వృద్ధులకు కడుపునిండా అన్నం పెట్టడంలోనే నిజమైన ఆనందం ఉందని తెలిపారు.సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం తనకు ఎంతో తృప్తినిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్గని రజనికాంత్ గౌడ్,పద్మ ఇంద్రదేవి,నాగుల శ్రీకాంత్, నాగుల అనిత,నాగుల ఆశీత్ రాజ్ రావుల నర్సింహా రెడ్డి,రావుల మధుబాల,రావుల రాజసింహ రెడ్డి,ఆశ్రమ నిర్వాహకులు,సిబ్బంది మరియు పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

### ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పతకాలు సాధించిన

# క్రీడాకారిణులకు ఘన సన్మానం



: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 11, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జేఎన్‌టీయూహెచ్ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయ పవర్‌లిఫ్టింగ్ మరియు రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లలో పతకాలు గెలుచుకున్న క్రీడాకారులను సత్కరించారు. కరీంనగర్‌లోని వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌కు చెందిన మొదటి సంవత్సరం ఎంబీఏ విద్యార్థిని కుమారి రంగూ విరించి స్వప్నిక, 2026 జూన్ 03 నుండి 08 వరకు చెన్నైలోని హిందుస్థాన్ విశ్వవిద్యాలయంలో జరిగిన అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో జేఎన్‌టీయూహెచ్ తరపున ప్రాతినిధ్యం వహించారు. ఆమె జేఎన్‌టీయూహెచ్ చరిత్రలో 84 కేజీల మహిళల పవర్‌లిఫ్టింగ్ విభాగంలో మొట్టమొదటి స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నారు.

జేఎన్‌టీయూహెచ్‌లోని యూసీఈఎస్‌టీహెచ్ సీఎస్ఈ మొదటి సంవత్సరం విద్యార్థిని కుమారి బత్తుల సంజన, 2026 మే 23 నుండి 25 వరకు భోపాల్‌లోని మానసరోవర్ గ్లోబల్ యూనివర్సిటీలో జరిగిన అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాన్ని సాధించారు.

పతక విజేతలను అభినందిస్తూ, వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం జేఎన్‌టీయూహెచ్‌కు గొప్ప గర్వకారణమని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం తన క్రీడాకారులకు సాధ్యమైనంత మద్దతు, ప్రోత్సాహాన్ని అందిస్తూనే ఉంటుందని, వారు మరింత ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి సహాయపడుతుందని ఆయన హామీ ఇచ్చారు.

ఈ సన్మాన కార్యక్రమానికి క్రీడా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్. ఎస్. దిలీప్ హాజరయ్యారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. నల్లగొండ అశోక్, ఎస్‌వీఈఎస్ సంయుక్త కార్యదర్శి డా. డి. శ్రీనివాస్ రెడ్డి, వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డా. సిహెచ్. శ్రీనివాస్, పవర్‌లిఫ్టింగ్ కోచ్ శ్రీ కౌశిక్ మరియు టీమ్ మేనేజర్ ఎస్. దామోదర్ అథ్లెట్లను వారి అద్భుత విజయాలకు అభినందనలు తెలిపారు.

# ఘనంగా కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు జన్మదిన వేడుకలు...

**- మిత్ర మండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభినందనలు శుభ కాంక్షలు...**

**- అందరి ఆశీస్సులకు,అభిమానానికి ఋణ పడి ఉంటా.... రావెళ్ళ**

నేలకొండపల్లి జూన్ 11 (విజన్ ఆంధ్ర ): కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ముఠాపురం సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు జన్మదిన వేడుకలు గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు మిత్ర మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా రావెళ్ల కృష్ణారావుతో కేక్ కట్ చేయించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగి, సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషిస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల ప్రచారం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో కృషి చేస్తున్న నాయకుడిగా కృష్ణారావు ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు.

మండలంలో వివిధ ప్రాంతంలో వినాయక చవితి ఉత్సవాలు, బతుకమ్మ సంబరాలు, సంక్రాంతి పర్వదినం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, యువతకు క్రీడా కార్యక్రమాలు, వివిధ సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ ద్వారా ప్రజల మన్ననలు పొందిన నాయకుడిగా రావెళ్ల కృష్ణారావు ఎదిగారని పలువురు వక్తలు పేర్కొన్నారు. సేవా దృక్పథం, సామాజిక బాధ్యత, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే నాయకత్వ లక్షణాలు ఆయనను ప్రజలకు మరింత చేరువ చేశాయని అభిప్రాయపడ్డారు.

భగవంతుని అనుగ్రహంతో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలిగి మరెన్నో జన్మదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవడంతో పాటు రాజకీయ, సామాజిక రంగాలలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం మిత్రులు, అభిమానులు శాలువాలతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి, కేక్ తినిపిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా రావెళ్ల కృష్ణారావు మాట్లాడుతూ తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై చూపుతున్న ప్రేమ, ఆదరణ, అభిమానాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటానని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు, మిత్రుల సహకారం, పార్టీ నాయకత్వ ప్రోత్సాహంతో మరింత సేవాభావంతో ముందుకు సాగుతానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు , కడియాల నరేష్, సీనియర్ జర్నలిస్టులు, అత్తులూరి హనుమంతరావు, పోలంపల్లి నాగేశ్వరావు గొలుసు ఆంజనేయులు,పి ఉపేందర్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, మల్లెబోయిన ఉపేందర్, రామచంద్ర రావు, పెంటమల్ల కోటయ్య, మిత్రులు, ఏపూరి హరి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పరమాల గ్రామం వీధి దీపాలు లైటింగ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

గద్వాల జూన్ 11 (విజన్ ఆంధ్ర) : గద్వాల మండల పరిధిలోని పరమాల గ్రామం నందు వీధి దీపాలు (లైటింగ్) ను ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే కి గ్రామ సర్పంచ్ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వీధి దీపాలు (లైటింగ్ ) ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామంలో ప్రజలకు రాత్రివేళ ఇలాంటి ఇబ్బంది లేకుండా ఉండేలా ప్రధాన రహదారి నుండి వీధి గ్రామంలో వెళ్లే మార్గం గుండా రాత్రి సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉండకుండా వీధిదీపాలను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ప్రజలు అందరూ కలిసికట్టుగా ఐక్యతతో ఉంటేనే గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంధ్య అంజనేయులు, జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, సత్య రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ సర్పంచ్ వాసు, ఉప సర్పంచ్ నాగరాజు, నాయకులు రాంబాబు గౌడ్, కురుమన్న, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విత్తనశుద్ధి కేంద్రంలో మాయాజాలం

అనంతపురం జూన్ 11 ( విజన్ ఆంధ్ర ): రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు సర్కార్ రైతులకు మేలు చేయాలనీ నాణ్యమైన విత్తనకాయలు అందించాలనే ఉద్దేశంతో విత్తనశుద్ధి కేంద్రాల చెల్లించాల్సిన గత బకాయలను సైతం ప్రభుత్వం చెల్లించింది. అయితే విత్తనశుద్ధి కేంద్రాల నిర్వాహకులు మాత్రం రైతులకు నాసికరవిత్తనాలు సరఫరా చేస్తున్నప్పటికీ దగ్గరుండి విత్తన నాణ్యతను పరిశీలించిన సిబ్బంది అసలు అక్కడ ఉ ఒడనే ఉండరని సమాచారం. వ్యవసాయశాఖ అధికారులు ఎందుకుండరని ఆరాతీయగా ఏజెన్సీ యాజమాన్యం లోపాయి కారి ఒప్పందం కుదరడంతోనే నాసికరమైన విత్తనాలు సరఫరా చేయడం జరుగుతున్నట్లు సమాచారం. మంచి నాణ్యమైన విత్తనాలను అందించాలని నాసికరమైన వాటిని అందించే యాజమాన్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా రైతులు కోరుతున్నారు.

# బూత్ లెవల్ అధికారులు,సూపర్వైజర్ల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిన సబ్ కలెక్టర్

కల్లూరు,జూన్ 11(విజన్ ఆంధ్ర ): పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన బూత్ లెవల్ అధికారులు (బి యల్ వో) మరియు సూపర్వైజర్ల కు శిక్షణ కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా గుర్తించిన వివిధ రకాల అనామలీల పరిష్కారానికి అవసరమైన వర్గాల వారీ ధృవపత్రాలపై ఉప కలెక్టర్ సవివరంగా అవగాహన కల్పించారు. అలాగే, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమానికి సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లు, క్షేత్రస్థాయి చర్యలు, నమోదు మరియు ధృవీకరణ ప్రక్రియల పురోగతిని సమీక్షించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ, అనామలీల సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రతి అర్హత ఓటరికి న్యాయం జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటరు జాబితాల ఖచ్చితత్వం మరియు పారదర్శకతను నిర్ధారించడంలో



బి యల్ వో లు, సూపర్వైజర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్న సబ్ కలెక్టర్. పెండింగ్ అంశాల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత గడువులోపు అన్ని కార్యక్రమాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి: అదనపు కలెక్టర్ చంద్రయ్య

బెల్లంపల్లి జూన్ 11 విజన్ ఆంధ్ర : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య సూచించారు. గురువారం తాండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బూత్ స్థాయి ఏజెంట్ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.

అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు కావడంతో పాటు అనర్హుల పేర్ల తొలగింపు ప్రక్రియను నిబంధనల ప్రకారం చేపట్టాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్లు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహనతో పనిచేసి ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడంలో భాగస్వాములు కావాలని కోరారు.

అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 'ప్రధానమంత్రి పోషణ్' పథకం శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, రుచికరమైన, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాల్సిన అవసరాన్ని వివరించారు. పాఠశాలల నిర్వహణ,



విద్యార్థుల ప్రవేశాల పెంపు, విద్యా ప్రమాణాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

తర్వాత తాండూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అదనపు మరుగుదొడ్డి నిర్మాణ పనులను ప్రారంభించి, నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో మహిళ హత్య కేసు చేదించిన పోలీసులు

## గంటల్లోనే ప్రధాన నిందితుడి అరెస్ట్

### - పిస్టల్, తూటాలు, కత్తులు స్వాధీనం



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 11 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో సంచలనం సృష్టించిన మహిళ హత్య కేసును పోలీసులు గంటల వ్యవధిలోనే ఛేదించారు. కేసులో ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసి, హత్యకు ఉపయోగించిన దేశీయ తయారీ పిస్టల్, సజీవ తూటాలు, కత్తులు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మల్కాజిగిరి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నెం. 479/ 2026 కేసు వివరాలను పోలీసులు వెల్లడించారు. మృతురాలు ధమరా నిశారాణి (35) కాగా, ప్రధాన నిందితుడు ఆమె భర్త ధమరా అరుణ్ కుమార్ (48). అతడు రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. మరో నిందితుడు హర్వీందర్ సింగ్ అలియాస్ హర్భజన్ సింగ్ పరారీలో ఉండగా, మిర్ ముజమ్మిల్ అలీ ఖాన్ (23) పాత్రపై కూడా పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

దాంపత్య విభేదాలే హత్యకు కారణం:

పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం, అరుణ్ కుమార్ మొదట నిశారాణి అక్కను వివాహం చేసుకున్నాడు. అనంతరం నిశారాణిని వివాహం చేసుకున్నాడు. గత కొంతకాలంగా భార్య నిశారాణి ప్రవర్తనపై అనుమానాలు పెంచుకున్న అరుణ్ కుమార్ తరచూ ఆమెను శారీరకంగా, మానసికంగా వేధించేవాడు. ఈ వేధింపుల కారణంగా నిశారాణి పలుమార్లు మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని తన బంధువుల వద్ద ఆశ్రయం పొందినట్లు పోలీసులు తెలిపారు.

ఇటీవల దాంపత్య కలహాలు మరింత తీవ్రరూపం దాల్చడంతో, జూన్ 10న సాయంత్రం సుమారు 4:30 గంటల సమయంలో మారుతి నగర్‌లోని తన నివాసంలోనే నిశారాణిపై తుపాకీతో కాల్పులు జరిపినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.

గతంలోనూ తుపాకీ కేసులో నిందితుడు:

అరుణ్ కుమార్ గతంలో అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం.134/2026లో అక్రమ తుపాకీ కలిగి ఉన్న కేసులో నిందితుడిగా ఉన్నట్లు విచారణలో తేలింది. ఆ కేసులో జ్యుడీషియల్ కస్టడీ అనంతరం విడుదలై తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత కుటుంబ కలహాలు మరింత పెరిగినట్లు పోలీసులు గుర్తించారు.

గంటల్లోనే ఛేదించిన పోలీసులు:

హత్య జరిగిన వెంటనే మల్కాజిగిరి పోలీసులు సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు, ఇతర కీలక సమాచారాన్ని విశ్లేషించి ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ఈ క్రమంలో జూన్ 11న ఉ దయం మౌలాలి రైల్వే స్టేషన్ సమీపంలో ప్రధాన నిందితుడు అరుణ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు.

నిందితుడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు,ఒక దేశీయ తయారీ పిస్టల్,మూడు సజీవ తూటాలు ఉన్న మ్యాగజైన్,ఒక స్టెయిన్‌లెస్ స్టీల్ బటన్ నైఫ్

,రెండు స్టెయిన్‌లెస్ స్టీల్ కత్తులు,ఒక సర్జికల్ బ్లేడ్,ఒక మారుతి బలెనో కారు,ఒక బజాజ్ చేతక్ స్కూటర్ స్వాధీనం చేసుకున్నారు.

ఈ కేసును మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ఆధ్వర్యంలో, జాయింట్ కమిషనర్ సి. శ్రీధర్, ఐపీఎస్, అదనపు డీసీపీ రామ్ కుమార్, ఏసీపీ వి. యాదగిరి రెడ్డి, ఇన్‌స్పెక్టర్ బి. సత్యనారాయణ, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సి. శ్రీను, ఏఎస్ఐ బి. సుబ్బరాజు, హెడ్ కానిస్టేబుల్ బి. శ్రీనివాస్, పీసీలు ఎస్. యెల్లా స్వామి, ఎం. షానూర్ బాబు తదితరుల ప్రత్యేక బృందం సమన్వయంతో కేసును ఛేదించింది. కేసును వేగంగా ఛేదించిన పోలీసు సిబ్బందిని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

కుటుంబ హింస, బెదిరింపులు, అక్రమ ఆయుధాల వినియోగం వంటి ఘటనలను వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100 / 112కు తెలియజేయాలని మల్కాజిగిరి పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కుటుంబ వివాదాలను నిర్లక్ష్యం చేస్తే ప్రాణనష్టం, ఆస్తి నష్టం వంటి తీవ్ర పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు.

అక్రమ తుపాకులు, ప్రాణాంతక ఆయుధాలను కలిగి ఉండటం, రవాణా చేయడం, వినియోగించడం వంటి చర్యలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు తమ పరిసరాల్లో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలు, అక్రమ ఆయుధాల సమాచారం, నేర చరిత్ర కలిగిన వ్యక్తుల కదలికల గురించి పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# 20వ వార్డులో ముమ్మరంగా డ్రైనేజీల శుభ్రత పనులు



కల్లూరు, జూన్ 11(విజన్ అంధ్ర ) ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల' కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ 20వ వార్డులో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టారు. గత ఎనిమిదో తారీఖున నిర్వహించిన వార్డు సభలో స్థానిక ప్రజల నుండి డ్రైనేజీ వ్యవస్థపై వచ్చిన ఫిర్యాదుల మేరకు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ సానుకూలంగా స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసారు.చైర్మన్ ఆదేశాల మేరకు గురువారం 20వ వార్డు కౌన్సిలర్ గుండ్ల పుల్లారావు సమక్షంలో జెసిబి సహాయంతో డ్రైనేజీలలో పేరుకుపోయిన పూడికను, వ్యర్థాలను తొలగించి ముమ్మరంగా శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ 20వ వార్డు కాంగ్రెస్ నాయకులు బొల్లం ఉపేందర్, బొడ్డు తిరుపతిరావు, ముత్యాల శ్రీను,ఇతర ముఖ్య కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. డ్రైనేజీ సమస్యను వేగంగా పరిష్కరించడం పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి

### ప్రభుత్వ విద్యాసంస్థల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ అవసరం

### విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వం దృష్టి సారించాలి

### ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి

### యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ డిమాండ్



కుత్బుల్లాపూర్, జూన్ 11 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్నప్పటికీ విద్యార్థుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం తగిన దృష్టి సారించలేదని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ విమర్శించారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని ఇప్పటికీ నియమించకపోవడం విద్యార్థుల భవిష్యత్తుపై నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో అనేక సమస్యలు పేరుకుపోయాయని తెలిపారు. మౌలిక సదుపాయాల కొరత, సిబ్బంది సమస్యలు, నిధుల లేమి వంటి కారణాలతో ప్రభుత్వ విద్యాసంస్థలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి, విద్యార్థి సంఘాలు, విద్యావేత్తలతో చర్చలు జరిపి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల విస్తరణ రోజురోజుకూ పెరుగుతోందని, అధిక ఫీజుల పేరుతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం మోపుతున్నాయని చంద్రకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని నియంత్రించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# అభివృద్ధి పనులను అడ్డుకుంటున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి..

వెంకటాపురం జూన్ 11 (విజన్ ఆంధ్ర ): మండల పరిధిలోని మొర్రవానిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి పనుల్లో భాగంగా గురువారం మహిళా సమైక్య వివో భవనానికి స్థలం కేటాయింపుకై తాసిల్దార్ ఆదేశాల మేరకు గ్రామానికి సందర్శించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేర్ తోపాటు సర్పంచ్, కార్యదర్శులపై అకారణంగా దౌర్జన్యం చేస్తూ తీవ్ర పదజాలంతో బూతులు తిడుతూ విధులకు ఆటంకం కల్పించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ తో పాటు వందల సంఖ్యలో గ్రామస్తులు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో జరుగుతున్నఅభివృద్ధి పనులలో గ్రామంలో కొంతమంది వ్యక్తులు కావాలని అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని ఆరోపించారు.ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ సంక్షేమానికి సంబంధించిన భవనాలను ప్రభుత్వ భూములను కేటాయిస్తున్నారని ఎవరి పట్టా భూములలో భవనాలు నిర్మించడం లేదని గ్రామంలో జరిగే కనీస అభివృద్ధి పనులకు అందరు సహకరించాలని కోరారు.గతంలో గ్రామంలో జరిగిన గొడవలు కారణంగానే మరలా గొడవలు సృష్టించేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు, పోలీస్ శాఖ రెవిన్యూ అధికారులు చొరవ చూపెట్టి గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలవకుండా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి శీను, సర్పంచి శ్యామల వినీత, గ్రామస్తులు వాదం బుచ్చయ్య, వాదంశీను, బొల్లె వెంకట్రావు, బుల్లె కోటేష్, దేవుడు, మోహన్ రావు బొల్లె చంటి, మనేటి ధనలక్ష్మి, మేడిపల్లి ధనలక్ష్మి, గంగినబోయిన అరుణ కుమారి, ఎక్కిళ్ళ జానకమ్మ బుల్లె శ్రీలత తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ సభ్యత్వ నమోదుకు ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం

కల్వకుర్తి జూన్ 11 (విజన్ ఆంధ్ర) : కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం కొనసాగుతోంది.

నియోజకవర్గంలోని అన్ని మండలాలు, మున్సిపల్ పట్టణాలు, గ్రామాలు, తండా ప్రాంతాల్లో వాల్ పోస్టర్లు, వాల్ రైటింగ్స్ ద్వారా సభ్యత్వ నమోదు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టినట్లు తెలిపారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనల మేరకు ప్రతి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎక్కడా లేని విధంగా కల్వకుర్తి నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని ఆయన అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా పనిచేస్తామని, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి కార్యకర్త, అభిమాని భాగస్వామ్యం కావాలని ఉప్పల వెంకటేష్ పిలుపునిచ్చారు.

# నల్గొండ జిల్లా స్థాయి సన్నాహక సమావేశం

నల్గొండ , తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా స్థాయి సన్నాహక సమావేశం నల్గొండలోని ఎన్‌జీ కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యోగాలను వదులుకొని, కుటుంబాలకు దూరంగా ఉంటూ, లాఠీ దెబ్బలు భరిస్తూ, జైలు జీవితం గడుపుతూ, తమ జీవితాలను త్యాగం చేసిన తెలంగాణ ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఆయన ప్రధానంగా మూడు డిమాండ్లను ప్రస్తావించారు.

ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలి.

తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంతో మంది తమ ఉద్యోగాలను, వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి కుటుంబాలకు దూరంగా ఉంటూ ఉద్యమంలో పాల్గొన్నారని పేర్కొన్నారు.

ఉద్యమకారులకు అధికారిక పెన్షన్ కల్పించాలి.

తమ జీవితాలను తెలంగాణ కోసం అంకితం చేసిన ఉద్యమకారుల సంక్షేమ బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.

ఉద్యమకారులకు అధికారిక గుర్తింపు కార్డులు ఇవ్వాలి.

తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు సముచిత గుర్తింపు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రోడ్లపై రక్తం చిందించిన వారు ఎవరు? జైళ్లకు వెళ్లిన వారు ఎవరు? లాఠీ దెబ్బలు భరించి త్యాగాలు చేసిన వారు ఎవరు? తెలంగాణ ఉద్యమకారులే కదా… ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులే కదా" అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమకారులను పక్కనబెట్టి, ఉద్యమాలతో సంబంధం లేని వారికి పదవులు కట్టబెట్టడం తెలంగాణ ఆత్మకు సిగ్గుచేటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేడు తెలంగాణలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి వెనుక అమరవీరుల త్యాగాలు, విద్యార్థి నాయకుల పోరాటాలు ఉన్నాయని గుర్తు చేశారు.

మన హక్కులను సాధించుకునేందుకు మరో ఉద్యమానికి సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైందని, ఉద్యమకారులందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో నల్గొండ జిల్లా తెలంగాణ ఉద్యమకారులు, కురుపాటి సుదర్శన్ ాఖ ముస్తఫా. శ్రవణ్ రెడ్డి. అరుణ్ కుమార్ రెడ్డి. మీసాల మహేష్ మిర్యాల సైదులు యాదవ్.కత్తుల దాష్ గద్దపాటి సైదులు కట్టెల శివ చిత్త రంజన్ దాష్ జిల్లా పృథ్వీ రాజ్ .చందర్ నాయక్ జోగు గణేష్. నక్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 2026 డి ఎస్ సీ ని అడ్డుకోవడమే ప్రతిపక్ష నేతల అజెండా...

**డి ఎస్ సి పై జగన్ రెడ్డి దుష్ప్రచారం...**

**స్పోర్ట్స్ కోటా ఎంపికల్లో పారదర్శకంగా నిర్వహించాం..**

**జగన్ రెడ్డి పాలనలో ఒక్క డీఎస్సీ అయినా నిర్వహించారా..?**

**శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు**

తిరుపతి, మే 11 : ఈ ఏడాదిలో నిర్వహించబోయే డీఎస్సీని అడ్డుకోవడమే ప్రతిపక్ష వైసిపి నేతల అజెండా అని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్

అనిమినీ రవి నాయుడు చెప్పారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడారు. డి ఎస్ సి స్పోర్ట్స్ కోట ఉపాధ్యాయ నియామకాల అంశంపై మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు రాజకీయం ప్రేరేపితమైనవని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతలో అనుమానాలు రేకెత్తించి త్వరలో కూటమి ప్రభుత్వం చేపట్టబోయే నియామకాలను అడ్డుకోవడమే లక్ష్యంగా ప్రతిపక్ష వైసిపి నేతలు ఇలాంటి లేనిపోని ఆరోపణలకు శ్రీకారం చుట్టారన్నారు. జగన్ రెడ్డి ఐదేళ్ల ప్రభుత్వ కాలంలో ఒక్క డీఎస్సీ అయినా నిర్వహించారా..?అని ప్రశ్నించారు. ఇప్పుడు మాత్రం డీఎస్సీ పై లేనిపోని ఆరోపణలు చేయటం రాజకీయ అవకాశవాధానికి నిదర్శనమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ని నిర్వహించి




నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇచ్చి మాట నిలబెట్టుకుందని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు తొలి సంతకం తోనే డీఎస్సీకి ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. డీఎస్సీ నియామకాలను నిలిపివేయాలని ఉద్దేశంతో వైసిపి నేతలు పలు కోర్టులో కేసులు దాఖలు అయ్యాయని అప్పట్లో ఆ ప్రయత్నాలను ప్రోత్సహించిన వారే ఇప్పుడు నియామకాలపై విమర్శలు చేయడం విడ్డురంగా ఉందన్నారు. నిరుద్యోగుల భవిష్యత్తుతో రాజకీయం చేయడం బాధాకరమని ప్రశ్నాపత్రాల లీకేజీ ఆరోపణలపై స్పందిస్తూ నవీన్ అనే వ్యక్తి కేవలం ఔట్సోర్సింగ్ ఉద్యోగి మాత్రమేనని చెప్పారు. ప్రశ్న పత్రాల నిర్వహణతో అతనికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు ఒకవైపు లీకేజీ ఆరోపణలు చేస్తూ మరోవైపు అతనికి ఉద్యోగం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. స్పోర్ట్స్ కోట లో ఉపాధ్యాయ ఉద్యోగాల నియామకం పూర్తిగా పారదర్శకంగా నిర్వహించమని చెప్పారు. అభ్యర్థులు తమ క్రీడా అర్హతల ఆధారంగానే దరఖాస్తు చేయాల్సి ఉంటుందని నోటిఫికేషన్లో స్పష్టంగా తెలియజేయడం జరిగిందని తెలిపారు. దుర్గయ్య కేసులో అభ్యర్థి స్వయంగా తప్పుడు అర్హతతో దరఖాస్తు చేసుకున్న కారణంగానే సెలెక్ట్ కాలేదని వివరించారు. స్పోర్ట్స్ కోట దరఖాస్తుల పరిశీలన కోసం జిల్లా మధ్యస్థాయి రాష్ట్రస్థాయిలలో మూడు కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు

ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే తుది ఎంపికలు చేపట్టామని పేర్కొన్నారు. నకిలీ స్పోర్ట్స్ సర్టిఫికెట్లకు అడ్డుకట్ట వేసేందుకు క్రీడా యాప్ డిజిటల్ లాకర్ ఆధార్ అనుసంధానం వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలను ప్రవేశపెట్టామన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో గ్రామ సచివాలయ నియామకాల లో స్పోర్ట్స్ కోట ఎంపికలపై అనేక అనుమానాలు ఉన్నాయని ప్రస్తుతం ప్రతి దశలోనూ పారదర్శకంగా ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. త్వరలో ప్రకటించబోయే డీఎస్సీని అడ్డుకునేందుకు ప్రతిపక్ష నేతలు చేస్తున్నారన్నారు. జాబ్ క్యాలెండర్ అమలును అడ్డుకోవాలని వైసిపి నేతల కుట్ర దాగి ఉందని ఆరోపించారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోట నియామకాలపై ఎవరైనా ఆధారాలు పత్రాలతో ముందుకు వస్తే ప్రజల సమక్షంలో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని రవి నాయుడు సవాల్ విసిరారు. రాజకీయ ప్రయోజనాల కోసం జరుగుతున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు, నిరుద్యోగ యువతీ యువకులు ఎవరు నమ్మవద్దని రవి నాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శ్రీ తాతయ్యగుంట గంగమ్మ గుడి చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసుదేవ్, తెలుగు యువత రాష్ట్ర నేతలు రంజిత్ నాయుడు, హేమంత్ రాయల్ పాల్గొన్నారు.

## కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ మాస్టర్ ట్రైనర్‌గా రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి నియామకం



అయిజ జూన్ 11 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ సెక్రెటరీ చతిస్గడ్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్), బూత్ లెవల్ ఏజెంట్ల సమన్వయం కోసం కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి మాస్టర్ ట్రైనర్‌గా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి ని నియమించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ మాస్టర్ షేక్షావలి ఆచారి కి శుభాకాంక్షలు తెలిపారు.

పార్టీ బలోపేతం, ఎన్నికల ప్రక్రియలో సమర్థవంతమైన శిక్షణ అందించి కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కొత్తగూడెం కార్పొరేషన్ లో పాల్వంచ 8వ డివిజన్ ప్రజల నీటి కష్టాలకు మోక్షం:

### - ఆర్ ఓవాటర్ ప్లాంట్ ఏర్పాటుకు డిప్యూటీ మేయర్ చొరవ

పాల్వంచ ప్రతినిధి జూన్ 11(విజన్ ఆంధ్ర) 8వ డివిజన్ పరిధిలోని ప్రజలకూ తాగునీటి సమస్య త్వరలోనే తీరనుంది. డివిజన్ లోని పలు ప్రాంతాల ప్రజలు తమకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానిక కార్పొరేటర్, నగర డిప్యూటీ మేయర్ లిసిరిపురపు లలిత కుమారి దృష్టికి తీసుకువెళ్లారు.

ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకున్న డిప్యూటీ మేయర్ లలిత కుమారి . తక్షణమే స్పందించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఆమె లినవభారత్‌లి యాజమాన్యాన్ని సంప్రదించారు. వారి లిసి ఎస్ ఆర్ (కార్పొరేట్ సామాజిక బాధ్యత) నిధులలి ద్వారా 8వ డివిజన్‌లో ఒక సరికొత్త లిఆర్ ఓ (రివర్స్ ఓస్మోసిస్) వాటర్ ప్లాంట్‌లి నిర్మించి ఇవ్వాలని కోరుతూ నవభారత్ ప్రతినిధులకు వినతి పత్రాన్ని అందజేశారు.

యాజమాన్యం సానుకూల స్పందన

డిప్యూటీ మేయర్ విజ్ఞప్తికి నవభారత్ యాజమాన్యం అత్యంత సానుకూలంగా స్పందించింది. ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడానికి తమ వంతు సహాయంగా ఆర్ ఓ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి



పూర్తి సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారు.

వినతి పత్రం అందించిన వాళ్లు డిప్యూటీ మేయర్ తో పాటు కనగాల నారాయణ, జస్వంత్ సాయి ,నవీన్ ఉన్నారు

తమ సమస్యను ఆలకించి, వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేసిన డిప్యూటీ మేయర్ మరియు కార్పొరేటర్ సిరిపురపు లలిత కుమారి కి, అలాగే అందుకు ముందుకు వచ్చిన నవభారత్ యాజమాన్యానికి 8వ డివిజన్ ప్రజలు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు అడ్మిషన్ డ్రైవ్

అలంపూర్ జూన్ 11 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ పదవ తరగతి పాసైన విద్యార్థులను అడ్మిషన్లు చేస్తూ ప్రభుత్వ కళాశాలల యొక్క కార్యక్రమాలను వివరిస్తూ అడ్మిషన్ పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డి రాజు సివిక్స్ లెక్చరర్,ఎస్ సుధారాణి ఫిజిక్స్ లెక్చరర్, రామచంద్రయ్య కెమిస్ట్రీ లెక్చరర్, రఘువీర్ కుమార్ జువాలజీ లెక్చరర్, ఎన్ రాముడు కామర్స్ లెక్చరర్,వెంకటరాణి తెలుగు లెక్చరర్ పాల్గొన్నారు.



# యన్మంగండ్లలో నేడు ఉచిత వైద్య శిబిరం

**- కామునిపల్లి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు**

**- యశోద, మాక్సివిజన్ ఆసుపత్రుల సహకారం**

**- ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం**

నవాబ్ పేట,జూన్ 11,(విజన్ ఆంధ్ర) : కామునిపల్లి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో యన్మంగండ్ల గ్రామ పంచాయతీలో నేడు 12వ తేదీ శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. యశోద హాస్పిటల్స్, మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్ సహకారంతో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు యన్మంగండ్ల గ్రామ పంచాయతీలో శిబిరం జరుగుతుంది.

అందించే వైద్య సేవలు:

- బీపీ, షుగర్ పరీక్షలు
- ఆర్థో మోకాళ్లు, నడుము, భుజం నొప్పుల నిర్ధారణ, సలహాలు
- జనరల్: సాధారణ ఆరోగ్య పరీక్ష, వైద్యుల సలహాలు
- కంటి పరీక్ష, చూపు సమస్యలకు సలహా
- బరువు, బియంఐ పరీక్ష, ఆరోగ్య సలహాలు

మీ ఆరోగ్యం మా ప్రాధాన్యం, మీ ఆరోగ్యమే మా బాధ్యత అనే నినాదంతో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కామునిపల్లి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. గ్రామస్తులు, చుట్టుపక్కల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వర్షాకాలం రాక - అప్రమత్తమైన వైద్యారోగ్యశాఖ

## - సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆదేశం

చర్ల,జూన్ 11 (విజన్ ఆంధ్ర): వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న దృష్ట్యా, చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీధర్ ఆరోగ్య శాఖ అధికారులతో కీలక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ? వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, మరియు చికెన్‌గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున, ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు , ఆశా కార్యకర్తలు ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ద్వారా ప్రజలకు దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రత, మరియు నిల్వ ఉన్న నీటిని తొలగించడంపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

– ప్రసవాల సంఖ్య పెంపు, వరదల పట్ల అప్రమత్తత ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, గర్భిణీలకు మరియు వారి కుటుంబాలకు సురక్షిత ప్రసవాల ప్రాముఖ్యతను వివరించాలని కోరారు, వర్షాకాలంలో వరదలు వచ్చే అవకాశం ఉన్నందున, అధికారులు మరియు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు , ఈ సమీక్షా సమావేశంలో స్థానిక వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న ఆలయ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన రమాదేవి

మల్యాల, మార్చి 04 (విజన్ ఆంధ్ర): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు అంజన్న ఆలయ పూర్తి స్థాయి అదనపు బాధ్యతలను (ఎఫ్ఏసీ ఈవో) రమాదేవి బుధవారం అధికారికంగా స్వీకరించారు. గత మూడు రోజుల క్రితమే ప్రభుత్వం ఆమెను వేములవాడ నుంచి కొండగట్టు ఈవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, నేడు ఆమె ఆలయానికి చేరుకొని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యార్థం పలు కీలక సూచనలు చేశారు:

ఆలయానికి వచ్చే సామాన్య భక్తులకు, వీఐపీ భక్తులకు మధ్య ఎలాంటి వ్యత్యాసం చూపకుండా అందరికీ సమాన గౌరవం ఇచ్చి స్వామివారి దర్శనం కల్పించాలని అర్చకులను, అధికారులను ఆదేశించారు.

విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

డిజిటల్ సేవలు: భక్తుల సౌకర్యం కోసం త్వరలోనే ఆలయ ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని, భక్తులు సమర్పించే బంగారం, వెండి కానుకలకు తప్పనిసరిగా రసీదులు అందజేయాలని స్పష్టం చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఈవో ఆలయ పరిసరాలను పరిశీలించి, భక్తులతో నేరుగా మాట్లాడి అక్కడ ఉన్న సమస్యలను, వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో హరిహరనాథ్, ఆలయ అధికారులు, అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారిపై అత్యాచార యత్నానికి పాల్పడిన ఎండీ గౌస్‌కు కఠిన శిక్ష విధించాలి

దుద్యాల్, జూన్ 11 విజన్ ఆంధ్ర ): ఖమ్మం జిల్లాలో చిన్నారిపై జరిగిన అత్యాచార యత్నం రాష్ట్రాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన అత్యంత దారుణమైన ఘటన అని బీజేపీ మహిళా నేత కలాల్ శ్వేత గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు మహిళలు చిన్నారులపై పెరుగుతున్న దాడులు సమాజానికి మచ్చగా నిలుస్తున్నాయని ఆమె పేర్కొన్నారు నిందితుడు ఎండీ గౌస్‌పై భారతీయ న్యాయ సంహిత (దీఎూ)లోని సంబంధిత సెక్షన్లతో పాటు పోక్సో (బాజూబా) చట్టం -- 2012 కింద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు చిన్నారులపై లైంగిక నేరాలకు పాల్పడే వారిపై రాజీ లేకుండా వ్యవహరించాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి అత్యంత కఠినమైన శిక్ష విధించాలని కోరారు బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం న్యాయ సహాయం మానసిక పరామర్శ అందించడంతో పాటు పూర్తి భద్రత కల్పించాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత విషయంలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు చిన్నారులపై లైంగిక నేరాలకు పాల్పడే వారికి చట్టం పట్ల భయం కలిగేలా శిక్షలు అమలు చేయాలని బాధితులకు న్యాయం జరిగే వరకు సమాజం మొత్తం అండగా నిలవాలని కలాల్ శ్వేత గౌడ్ పిలుపునిచ్చారు అమాయక చిన్నారుల జీవితాలతో ఆడుకునే దుర్మార్గులకు సమాజంలో స్థానం లేదు బాధితురాలికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగాలి నిందితుడికి చట్టప్రకారం అత్యంత కఠినమైన శిక్ష పడాలి అని పేర్కొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి – డా. బాలు యాదవ్

మహబూబ్ నగర్ అర్బన్ జూన్ 11 (విజన్ ఆంధ్ర): తాటికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు మరియు మధ్యాహ్న భోజన కార్మికులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డా. బాలు యాదవ్ బైకాని మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారంతో కూడిన పరిశుభ్రమైన భోజనం అందించాలని సూచించారు.

వంటగదులు, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచి, హైజీన్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం మరియు వారానికి మూడు గుడ్లు విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చలపతి రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించగా, ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మంజుల పాల్గొన్నారు.

# ఆరోగ్యకేంద్ర భవన నిర్మాణానికి సర్పంచ్ వినతి

కారేపల్లి,జూన్ 12(విజన్ ఆంధ్ర) : సింగరేణిలో హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్(టోనీ) వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ వినతిపత్రం అందజేశారు.గురువారం ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్ కారేపల్లిలో హెల్త్ సబ్ సెంటర్ ఉన్నా భవనం లేక పోవటంతో వైద్య సేవల కోసం పీహెచ్‌సీపై ఆధారపడవలసి వస్తుందని వినతిలో తెలిపారు. భరత్‌నగర్ కాలనీలో ఉన్న హెల్త్ సెంటర్ భవనం శిధిలావస్థకు చేరుకుందని, దానిని తొలగించి నూతనంగా భవన నిర్మాణం చేయాల్సి ఉంటుందని ఎమ్మెల్యేకు సర్పంచ్ టోనీ విన్నవించారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హెల్త్ సబ్‌సెంటర్ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని జిల్లా వైద్యాధికారికి లేఖ రాశారని సర్పంచ్ తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యేకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు ఎండీ.యాకూబ్ అలీ,ఆదెర్ల రాములు ఉన్నారు.

కమలాపురం నిధులు సింగరేణికి మళ్లించండి – మండల వైద్యాధికారి కారేపల్లి మండలంలోని కమలాపురం సబ్ సెంటర్ భవన నిర్మాణం జరిగి దానిలో అన్ని వసతులతో సబ్ సెంటర్ నడుస్తుందని మండల వైద్యాధికారి బీ.సురేష్ తెలిపారు. కమలాపురం సబ్ సెంటర్ భవనానికి మరోసారి నిధులకు పరిపాలన మంజూరు జరిగాయన్నారు.ఆ నిధులను సింగరేణి సబ్ సెంటర్‌కు మార్పు చేస్తూ పరిపాలన ఉత్తర్వులు ఇప్పించాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కు మండల వైద్యాధికారి లేఖ రాశారు. దీనిపై చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వోను ఎమ్మెల్యే కోరారు.

# ప్రైవేటు పాఠశాలలో ఫీజులను నియంత్రించాలి

ముధోల్:11జూన్:విజన్ ఆంధ్ర : ప్రైవేటు పాఠశాలలో ఫీజులను నియంత్రించాలని నిర్మల్ జిల్లా అధికార ప్రతినిధి మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ స్టేట్ కన్వీనర్ జీ. మహేష్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద ప్రజలు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చదివించాలంటే భయపడే పరిస్థితులు వచ్చాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని అధిక ఫీజులు వసూలు చేస్తూ నిబంధనలు పాటించని ప్రైవేటు,కార్పొరేటు పాఠశాలల పై చర్యలు తీసుకోవాలన్నారు.నర్సరీ నుండే వేల రూపాయలు వసూలు చేస్తున్నారని మళ్ళీ అదనంగా పుస్తకాలు,యూనిఫాం, బస్సు ఫీజు వంటివి అన్ని కలిపి తడిసిమోపేడు చేస్తున్నారని అన్నారు.ఇంకా విద్యా సంస్థలు ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు,పుస్తకాలు అమ్మడాలు వంటివి యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయననీ అన్నారు. ఇప్పటికైన విద్యా శాఖ అధికారులు నిబంధనలు పాటించని పాఠశాలలను తనిఖీలు నిర్వహించి చర్యలు చేపట్టాలని లేని యెడల ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# నెల్లుట్ల గ్రామంలో 5,6 వార్డ్ లో రోడ్డు పనులు ప్రారంభం

లింగాల గణపురం జూన్ 11(విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో 5,6 వార్డ్ లో చీ=+రా నిధుల నుండి రోడ్డు వేయడానికి రోడ్డు చదునుచేయబడినది ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింగ రామకృష్ణ వార్డ్ మెంబర్స్ బొజ్జం సునీత ప్రభాకర్,కాలనీ ప్రజలు ఇస్రపురం శ్రీనివాస్, చాగంటి శ్రీనివాస్, ఏదునూరి యాదగిరి, వెంకటేష్, మిడతపల్లి నర్సయ్య,గ్రామ పంచాయతీ కారాబర్ చెరుకు అజయ్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఫర్టిలైజర్ షాపుల్లో ఎమ్మార్వో ఆకస్మిక తనిఖీలు

చారకొండ,జూన్ 10(విజన్ ఆంధ్ర) : నకిలీ విత్తనాలను ఎవరైనా విక్రయిస్తే వారిపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో ఉమా హెచ్చరించారు. గురువారం చారకొండ మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి తనూజ రాజు,తహసీల్దార్ ఉమా, పోలీస్ సిబ్బంది కలిసి ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో స్టాక్ రిజిస్ట్రర్లు,బిల్ బుక్కులను పరిశీలించారు.రైతులు ఎరువులు కొనుగోలు చేసిన సమయంలో విధిగా బిల్లులు ఇవ్వాలని,దుకాణాల ఎదుట ధరల పట్టిక ఏర్పాటు చేయాలని దుకాణాల నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వ ఆమోదం పొందిన విత్తనాలు,ఎరువులే ఉన్నాయా..? విక్రయాలకు సంబంధించి రైతుల వివరాలు,వారి పేరు నమోదు చేస్తున్నారా..లేదా..?అని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## జిల్లా కలెక్టర్, డీఎఫ్ఓ తో కలిసి విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

–కలెక్టర్ తో కలిసి ద్విచక్రవాహనలో ప్రయానించిన ఎమ్మెల్యే బొజ్జు

ఖానాపూర్, జూన్ 11, (విజన్ ఆంధ్ర) : ఖానాపూర్ నియోజకవర్గంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మీశ్రా మరియు అటవీశాఖ జిల్లా అధికారితో కలిసి పెంబి కడెం మండలాల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. అధికారులు నాయకులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే గ్రామాల్లోని సమస్యలు ప్రజలతో సమీక్ష నిర్వహించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈరోజు ఉదయం ద్విచక్ర వాహనంతో ప్రారంభమైన పర్యటన నియోజకవర్గంలోని మారుమూల గ్రామలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించి పలు గ్రామాల్లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకై ప్రజలందరూ కృషి చేయాలని అన్నారు. నిర్మల్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన అల్లంపల్లి మరియు పరిసర ప్రాంతాల గ్రామస్తులతో సమీక్ష సమావేశంలో వారి సమస్యలపై చర్చించి తొందర్లోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆరోజు మాటిచ్చారు కలెక్టర్ కార్యాలయంలో ఇచ్చిన మాట ప్రకారం గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, అటవీశాఖ అధికారి వారి సమస్యలు తెలుసుకొని అల్లంపల్లి రవాణా సౌకర్యార్థం రోడ్డు పనుల ప్రారంభం త్వరలోనే చేస్తామని గ్రామంలో కావలసిన విద్య, వైద్య ప్రజలకు అవసరమైన సదుపాయాలన్నీ కలిగిస్తామని హామీ ఇచ్చారు.

## టీయూడబ్ల్యూజే జిల్లా శాఖ ఎన్నికలు ఏకగ్రీవం

కామారెడ్డి బ్యూరో జున్ 11 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ కామారెడ్డి జిల్లా శాఖ కార్యవర్గం, యూ నియన్ ఎలక్ట్రానిక్ విభాగం కార్యవర్గం ఎన్నికకు సంబం ధించి గురువారం నామినేషన్ల కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన లస్కర్ సత్యనారాయణ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించి పరిశీలన చేశారు. అన్ని పదవులకు వచ్చిన దరఖాస్తులు సక్రమంగా ఉన్నాయని, ఒక్కో పదవికి ఒక్కటే నామినేషన్ వచ్చినందున జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవం అయినట్టు ఎన్నికల అధికారి సత్యనారాయణ ప్రకటించారు. శుక్రవారం కామారెడ్డి అశోక్ నగర్ వరలక్ష్మి గార్డెన్లో నిర్వహించే కార్యక్రమంలో పదవీ ప్రమాణ స్వీకారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా పనిచేస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ రామచంద్ర రెడ్డి**

గద్వాల జూన్ 11 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి పార్టీ కార్యాలయములో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల విశ్వసనీయ, అభివృద్ధి, ప్రజా సంక్షేమ పాలనపై పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ.

నరేంద్ర మోడీ 12 సంవత్సరాల పాలనలో దేశ నాయకత్వం భారతదేశ ప్రజల మధ్య ఏర్పడిన విడదీయరాని బంధాన్ని విశ్వాసాన్ని ప్రజల్లో నింపుతుందని అన్నారు. 2014లో దేశ ప్రజలు నరేంద్ర మోడీ ని మొదటిసారిగా ఆశీర్వదించి దేశానికి సేవ చేయడానికి ఢిల్లీకి పంపారు. ప్రధాని మోడీ ప్రజల అప్పగించిన బాధ్యతను ప్రజల యొక్క భవిష్యత్తును దేశ ఆర్థికతను తీర్చిదిద్దే దిశగా ముందుకు సాగారు. అలాగే 2019లో మరింత బలంగా పార్టీ ఉద్భవించింది. ముందు సారి కంటే ఈసారి భారీ విజయనందించడం దేశంలో ప్రధాని మోదీ పాలన సుపరిపాలన ఫలితాలు చాలా బాగున్నాయని స్పష్టం చేశారు. నేడు ప్రజల విశ్వాసం సేవా అభివృద్ధి తో 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న విషయం మీకందరికీ తెలిసిందే, నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రయోజనాలకు మొదటి హక్కు పేదలు, రైతులు యువత మహిళలకు ఉందని మోడీ ఎప్పుడు చెబుతూ ఉంటారు. గత 12 సంవత్సరాలుగా మోడీ ప్రభుత్వం సబ్కా సాథ్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్ అనే నినాదంతో ప్రజల సంక్షేమ పాలనకు పునాదిగా మార్చిందని ,ప్రభుత్వ పథకాలు కేవలం తగ్గడానికి పరిమితం చేయకుండా దేశ ప్రజల యొక్క ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని చివరి వ్యక్తికి చేరేలా 100% సంతృప్తి పరచడమే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బిజేపి పార్టి అధ్యక్షుడు రామాంజనేయులు,జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, అక్కల రమాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్,కౌన్సిలర్ శాలన్న, తదితరులు ఉన్నారు..

## నేడు కరెంట్ సరఫరా బంద్

గద్వాల జూన్ 11 ( విజన్ ఆంధ్ర) : శుక్రవారం 132 గద్వాల ఉపకేంద్రం మెయింటెనెన్స్ కొరకు ఉదయం 7:00 నుండి 9:00 గంటల వరకు గంజిపేట, బురదపేట, సుంకులమ్మ టెంపుల్ , న్యూ బస్టాండ్ ఏరియా, గాంధీచౌక్, ఓల్డ్ బస్టాండ్, శేరల్లి వీధి, రాజ వీధి, కృష్ణారెడ్డి బంగ్లా, గంట వీధి, రాజయ్య తోట, వేదానగర్, రాఘవేంద్ర కాలనీ, తెలుగు పేట, రాంనగర్, తేరు మైదానం, కుంట వీధి, వడ్ల వీధి, చేపల మార్కెట్ ఏరియా, బీసీ కాలనీ, రాంనగర్, ఐజ రోడ్ ఏరియా, మెడికల్ కాలేజీ ఏరియా, దౌదరపల్లి, కొత్తపల్లి , పిల్లిగుండ్ల ఏరియాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలియజేస్తున్నాము.కావున విద్యుత్ వినియోగదారులందరూ సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

# ఉపాధి యాప్.. 'రాజకీయ' పెత్తనం!

**దోస పహాడ్‌లో నిబంధనలకు పాతర!**

**- ఫీల్డ్ అసిస్టెంట్ నిర్లక్ష్యం -- ప్రజాప్రతినిధి పెత్తనం!**

**- కూలీల మొబైల్ యాప్ ఫోటోలు తీస్తున్న నేత.పట్టించుకోని అధికారులు..**

**- రాస్తారోకోకు గ్రామస్తుల సిద్ధం!**

పెన్‌పహాడ్, జూన్ 11( విజన్ ఆంధ్ర): ఉపాధి హామీ పథకంలో పారదర్శకత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నిబంధనలు క్షేత్రస్థాయిలో తుంగలో తొక్కుతున్నారు. మండల పరిధిలోని దోస పహాడ్ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ పూర్తి నిర్లక్ష్య వైఖరి కారణంగా, నిబంధనలకు విరుద్ధంగా ఒక ప్రజాప్రతినిధి కూలీల ఉపాధి హామీ ఫోటోలు (మొబైల్ యాప్ క్యాప్చర్) తీస్తూ పెత్తనం చలాయిస్తున్నారు. విధుల్లో ఉండాల్సిన అధికారి కాకుండా, రాజకీయ నాయకులు ఈ ప్రక్రియలో జోక్యం చేసుకోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో కూలీల హాజరు మరియు లైవ్ ఫోటోలను కేవలం కేటాయించిన ఫీల్డ్ అసిస్టెంట్ లేదా అధీకృత ప్రభుత్వ సిబ్బంది మాత్రమే తీసుకోవాలి. కానీ, దోస పహాడ్ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ తన బాధ్యతలను విస్మరించి, సదరు ప్రజాప్రతినిధికి ఫోన్ అప్పగించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ అక్రమాలపై గ్రామ ప్రజలు, కూలీలు పలుమార్లు స్థానిక అధికారులకు లిఖితపూర్వకంగా వినతి పత్రాలు సమర్పించినప్పటికీ, ఉన్నతాధికారులు ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అధికారుల ఈ 'నిమ్మకు నీరెత్తినట్లు' ఉండే వైఖరి వెనుక అంతర్యమేమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.స్థానిక అధికారులు స్పందించకపోవడంతో గ్రామ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి సదరు ఫీల్డ్ అసిస్టెంట్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోకపోతే, తాము రోడ్డుపైకి వచ్చి 'రాస్తారోకో' (ధర్నా) చేయడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరిస్తున్నారు. గ్రామస్తులంతా కలిసి ఈ ఉల్లంఘనలపై నేరుగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, కలెక్టర్ స్పందించి, దోస పహాడ్ ఉపాధి హామీ పనులపై సమగ్ర విచారణ జరిపించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎరువులు సరఫరా చేయడానికి కేంద్రం సిద్ధం

**- రాష్ట్ర ప్రభుత్వ యాప్‌తో రైతులకు తీవ్ర ఇబ్బందులు**

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి**

నిజామాబాద్ జూన్11:( విజన్ ఆంధ్ర ) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ ఎరువుల బుకింగ్ అప్లికేషన్ (యాప్) కారణంగా క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి గురువారం ఇందూరు (నిజామాబాద్) జిల్లా కలెక్టర్‌ను కలిసి అధికారిక వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన యూరియా బుకింగ్ యాప్ కేవలం ఈ రాష్ట్రానికే పరిమితమని, దీనితో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. రాష్ట్రానికి అవసరమైనంత యూరియాను సరఫరా చేయడానికి కేంద్రం పూర్తిగా సిద్ధంగా ఉందని, అయితే పంపిణీ వ్యవస్థలోని లోపాల వల్లే రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన నొక్కి చెప్పారు.

ప్రస్తుత విధానంలో, యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవడానికి 'మండలాన్ని' ప్రామాణిక యూనిట్‌గా తీసుకోవడం క్షేత్రస్థాయిలో పెద్ద ప్రతిబంధకంగా మారిందని పేర్కొన్నారు. పంపిణీ కేంద్రాలు గ్రామాలకు దూరంగా ఉండటం వల్ల, బుక్ చేసుకున్న బస్తాలను తమ ప్రాంతాలకు తరలించడానికి రైతులు అదనపు రవాణా ఖర్చులను భరించాల్సి వస్తోందని, ఇది వారికి ఆర్థికంగా నష్టం కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున వరి నాట్లు పడుతున్నప్పటికీ, ఎకరాకు ఎన్ని యూరియా బస్తాలు కేటాయించాలనే దానిపై ప్రభుత్వం నుండి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పష్టత లేకపోవడంతో రైతులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారని తెలిపారు. కలెక్టర్ సానుకూల స్పందన: ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అప్లికేషన్‌లో ఉన్న సాంకేతిక లోపాలను అంగీకరిస్తూ, స్థానికంగా పంపిణీని సులభతరం చేయడం కోసం పంపిణీ కేంద్రాన్ని మండల యూనిట్ నుండి రెవెన్యూ గ్రామం యూనిట్‌గా మార్చడానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా దినేష్ పటేల్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎకరాకు యూరియా కేటాయింపులపై స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేయాలని, రైతుల సంక్షేమం పట్ల తనకున్న నిబద్ధతను నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాంచెట్టి గంగాధర్, గద్దె భూమన్న, ప్రమోద్ కుమార్, నక్కా రాజేశ్వర్, అనంత్ రెడ్డి, నూతల శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, కర్క గంగారెడ్డి, విజయ్ కృష్ణ, బొబ్బిలి వేణు తదితరులు చురుగ్గా పాల్గొన్నారు.



# ఆరోగ్యకేంద్ర భవన నిర్మాణానికి సర్పంచ్ వినతి

కారేపల్లి,జూన్ 12(విజన్ ఆంధ్ర) సింగరేణిలో హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్(టోనీ) వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ వినతిపత్రం అందజేశారు.గురువారం ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్ కారేపల్లిలో హెల్త్ సబ్ సెంటర్ ఉన్నా భవనం లేక పోవటంతో వైద్య సేవల కోసం పీహెచ్‌సీపై ఆధారపడవలసి వస్తుందని వినతిలో తెలిపారు. భరత్‌నగర్ కాలనీలో ఉన్న హెల్త్ సెంటర్ భవనం శిధిలావస్థకు చేరుకుందని, దానిని తొలగించి నూతనంగా భవన నిర్మాణం చేయాల్సి ఉంటుందని ఎమ్మెల్యేకు సర్పంచ్ టోనీ విన్నవించారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హెల్త్ సబ్‌సెంటర్ భవన నిర్మాణానికి ప్రతిపాధనలు పంపించాలని జిల్లా వైద్యాధికారికి లేఖ రాశారని సర్పంచ్ తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యేకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు ఎండీ.యాకూబ్ అలీ,ఆదెర్ల రాములు ఉన్నారు.

కమలాపురం నిధులు సింగరేణికి మళ్లించండి – మండల వైద్యాదికారి

కారేపల్లి మండలంలోని కమలాపురం సబ్ సెంటర్ భవన నిర్మాణం జరిగి దానిలో అన్ని వసతులతో సబ్ సెంటర్ నడుస్తుందని మండల వైద్యాధికారి బీ.సురేష్ తెలిపారు. కమలాపురం సబ్ సెంటర్ భవనానికి మరోసారి నిధులకు పరిపాలన మంజూరు జరిగాయన్నారు.ఆ నిధులను సింగరేణి సబ్ సెంటర్‌కు మార్పు చేస్తూ పరిపాలన ఉత్తర్వులు ఇప్పించాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కు మండల వైద్యాధికారి లేఖ రాశారు. దీనిపై చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వోను ఎమ్మెల్యే కోరారు.

# అదృశ్యమైన వ్యక్తి శవమై లభ్యం

గోపాల్‌పేట, జూన్ 11 (విజన్ ఆంధ్ర ): గత కొన్ని రోజులుగా అదృశ్యమై, పోలీస్ స్టేషన్‌లో 'మ్యాన్ మిస్సింగ్' కేస్ నమోదైన ఓ వృద్ధుడు చివరకు శవమై తేలాడు. ఈ విషాద ఘటన గోపాల్‌పేట మండల పరిధిలో కలకలం రేపింది. పోలీసులు మరియు బాధితుల వివరాల ప్రకారం... ఏదుట్ల గ్రామానికి చెందిన దొబ్బల శాంతయ్య (58) అనే వ్యక్తి గత రెండు నెలల క్రితం కూలి పని నిమిత్తం శ్రీకాకుళం వెళ్లాడు. మే 19న మధ్యాహ్నం సమయంలో తిరిగి గ్రామానికి చేరుకున్నప్పటికీ, ఇంటికి మాత్రం రాలేదు. కుటుంబ సభ్యులు అతని కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎంత వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. దీంతో అతని కుమారుడు శ్రీనివాసులు ఈ నెల 4వ తేదీన గోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు 'మ్యాన్ మిస్సింగ్' కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బుద్దారం గండి సమీపంలో లభ్యమైన మృతదేహం: ఇదిలా ఉండగా, ఈరోజు మండల పరిధిలోని బుద్దారం గండి సమీపంలో ఒక పురుషుడి మృతదేహం లభ్యమైంది. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, అది అదృశ్యమైన శాంతయ్య మృతదేహంగా గుర్తించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని,అక్కడే పోస్ట్‌మార్టం నిర్వహించారు. శాంతయ్య మరణానికి గల కారణాలపై గోపాల్‌పేట పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నారు.

# కొండపోచమ్మ, మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యలపై మంత్రి సానుకూల స్పందన

గజ్వేల్, 11 జూన్ 2026 (విజన్ ఆంధ్ర) : కొండపోచమ్మ సాగర్ మరియు మల్లన్న సాగర్ ప్రాజెక్టుల భూనిర్వాసితుల దీర్ఘకాలిక సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు. గురువారం రోజున నిర్వాసితుల ప్రతినిధులు మంత్రిని కలిసి తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సమావేశంలో నిర్వాసితులు ప్రధానంగా అర్హులైన నిర్వాసితులందరికీ తక్షణమే ఇండ్ల స్థలాల (ప్లాట్ల) కేటాయింపు పూర్తి చేయాలని, ప్రాజెక్టుల నోటిఫికేషన్ సమయానికి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులకు రావలసిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని వెంటనే విడుదల చేయాలని, ఒంటరి మహిళలకు ప్రత్యేక ప్యాకేజీ మరియు ప్లాట్ల కేటాయింపులో జరుగుతున్న ఆలస్యాన్ని నివారించి, వారికి ప్రాధాన్యత క్రమంలో న్యాయం చేయాలని కోరడం జరిగింది. నిర్వాసితుల సమస్యలను ఓపికగా విన్న మంత్రి దామోదర రాజనర్సింహ తక్షణమే స్పందించారు. సమావేశం జరుగుతుండగానే జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. కొండపోచమ్మ, మల్లన్న సాగర్ భూనిర్వాసితుల సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్యాకేజీలు మరియు ప్లాట్లు అందేలా వేగంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వం నిర్వాసితుల పక్షాన



ఉంటుందని, ఎవరికీ అన్యాయం జరగకుండా చూస్తామని ఈ సందర్భంగా మంత్రి నిర్వాసితులకు భరోసా ఇచ్చారు. మంత్రి సానుకూల స్పందన పట్ల భూనిర్వాసితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హయత్ దీన్, శ్రీనివాస్ రెడ్డి, మామిడాల గ్రామ సర్పంచ్ ఎల్ల పోచయ్య, ఉమ్మారెడ్డి, బాల్ నర్సు, రామాచారి, భూనిర్వాసితులు పాల్గొన్నారు.

# చిన్నంబావిలో యాసంగి కొనుగోళ్లు.. ఖాతాల్లో చేరని పైసలు..!

**- మండలంలో 7,924 ఎకరాల్లో మూడు ప్రధాన పంటల సాగు**

**- మొక్కజొన్న కొనుగోళ్లు పూర్తి.. వరి రవాణాలో తీవ్ర జాప్యం**

**- ఒక్క బెక్కంలోనే మిల్లులకు సిద్ధంగా 25 వేల బస్తాలు**

**- కేవలం 10 శాతం మందికే అందిన సొమ్ము.. అన్నదాతల ఆవేదన**

చిన్నంబావి, జూన్ 11 : (విజన్ ఆంధ్ర) : వనపర్తి జిల్లా చిన్నంబావి మండల వ్యాప్తంగా యాసంగి పంటల కొనుగోలు ప్రక్రియ ముగింపు దశకు చేరినా, రైతులకు మాత్రం చేతికి పైసలు అందడం లేదు. వ్యవసాయ శాఖ అధికారిక గణాంకాల ప్రకారం.. ఈ సీజన్‌లో మండలంలో రికార్డు స్థాయిలో మొత్తం 7,924 ఎకరాల్లో మూడు ప్రధాన పంటలు సాగయ్యాయి. పప్పుధాన్యాల విభాగంలో శనగ పంట అత్యధికంగా 3,288.33 ఎకరాల్లో (1,273 మంది రైతులు) సాగవగా.. ఒక్క కొప్పునూర్ క్లస్టర్ పరిధిలోనే రికార్డు స్థాయిలో 1,965.26 ఎకరాల్లో సాగైంది. దీనికి తోడు 2,874.33 ఎకరాల్లో వరి పంటను 1,980 మంది రైతులు, అలాగే 1,761.36 ఎకరాల్లో మొక్కజొన్న పంటను 756 మంది రైతులు సాగు చేశారు. మొక్కజొన్న సాగులో పెద్దమారూర్ పరిధిలోనే అత్యధికంగా 616.15 ఎకరాల్లో పంట వేశారు.

–చిన్నంబావి కేంద్రంలో ముగిసిన మొక్కజొన్న కొనుగోళ్లు:

మండల వ్యాప్తంగా సాగైన మొక్కజొన్న కొనుగోలు కోసం అధికారులు చిన్నంబావి కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోళ్లు జరిపారు. ఈ కేంద్రం ద్వారా మొత్తం 385 మంది రైతుల నుంచి 27,262 క్వింటాళ్ల (54,524 సంచులు) మొక్కజొన్నను సేకరించి, 93 లారీల ద్వారా వంద శాతం రైస్ మిల్లులకు తరలించారు. రవాణా ప్రక్రియ వేగంగా ముగిసినా, సొమ్ముల చెల్లింపుల్లో తీవ్ర ఆలస్యం జరుగుతోంది. ఇప్పటివరకు కేవలం 10 శాతం మంది రైతుల ఖాతాల్లోనే నగదు జమ కాగా, మిగిలిన 90 శాతం మంది రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు.

– ముగింపు దశకు వరి కొనుగోళ్లు.. రవాణా, చెల్లింపుల్లోనే తిప్పలు:

మండలంలో వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ దాదాపు ముగింపు దశకు చేరుకుంది. ఇందుకోసం ఏర్పాటు చేసిన ఆరు కేంద్రాలలో ఇప్పటికే రెండు చోట్ల వంద శాతం పనులు పూర్తి కాగా, మిగిలిన కేంద్రాల్లో కేవలం 20 శాతం మేరకే కొనుగోళ్లు మిగిలి ఉన్నాయి. అయితే ప్రస్తుతం తూకాలు పూర్తయి.. మిల్లులకు తరలించడమే ప్రధాన సమస్యగా మారింది. ముఖ్యంగా బెక్కెం లాంటి గ్రామంలో సుమారు 20,000 నుంచి 25,000 బస్తాల వరి ధాన్యం తూకం అయిపోయి, మిల్లులకు వెళ్లడానికి సిద్ధంగా కేంద్రంలోనే కుప్పలుగా పేరుకుపోయింది. దీనికి తోడు కొన్ని ఊర్లలో ధాన్యం మిల్లులకు వెళ్లినప్పటికీ, రోజులు గడుస్తున్నా ఇంకా చేతికి పైసలు అందలేదు. అటు రవాణా కాక, ఇటు అకౌంట్లలో అమౌంట్ పడక రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

– పది రోజుల్లో చెల్లింపులు పూర్తి చేస్తాం:

"సాంకేతిక కారణాల వల్ల చెల్లింపుల్లో కొంత ఆలస్యమైన మాట వాస్తవమే. రవాణా పరంగా ఎలాంటి నిల్వలు లేకుండా 54,524 మొక్కజొన్న సంచులను మిల్లులకు చేర్చాం. ఇప్పటివరకు 10 శాతం మందికి నిధులు అందాయి. మిగిలిన రైతులందరికీ రాబోయే పది రోజుల్లోగా వారి ఖాతాల్లో నగదు పూర్తిగా జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు."

-- నాగరాజు, పీఏసీఎస్ సీఈఓ



లక్ష్మీదేవి ఆలయం వద్ద నెరవేరిన

# త్రాగు నీటి బోర్

**- మంత్రి దుద్దిళ్ళ కు ప్రత్యేక కృతజ్ఞతలు**

**- కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ**

**- జిల్లా ఉపాధ్యక్షులు ఐత రాజిరెడ్డి**

మల్హర్, జూన్ 11 విజన్ ఆంధ్ర : తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇచ్చిన హామీలను నెరవేర్చే నిజమైన ప్రజా నాయకుడని కొయ్యూరు సర్పంచ్, మహిళా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు కొండ రాజమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఐత రాజిరెడ్డి కొనియాడారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఇచ్చిన హామీ ప్రకారం గురువారం మండలంలోని కొయ్యూరు గ్రామంలోని స్థానిక శ్రీ లక్ష్మీదేవి టెంపుల్ సమీపంలో బోర్ వేయడం జరిగింది.గ్రామస్తుల తాగునీటి, ఇతర అవసరాల కోసం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గతంలో బోర్ మంజూరు చేస్తామని మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని వారు తెలిపారు. తమ సమస్యను గుర్తించి, ఇచ్చిన మాట ప్రకారం వెంటనే బోర్ మంజూరు చేసినందుకు ఈ సందర్భంగా సర్పంచ్ కొండ రాజమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఐత రాజిరెడ్డి మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి శ్రీధర్ బాబు చొరవతోనే ఈ బోర్ వేసే కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని వారు పేర్కొన్నారు.మంత్రి తమకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం పట్ల గ్రామ ప్రజలంతా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లకావత్ సవేందర్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై

# ఆర్టీసీ బస్సు- కారు డి



## ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు..

భూపాలపల్లి జిల్లా రేగొండ, జూన్ 11 (విజన్ ఆంధ్ర ): భూపాలపల్లి జిల్లా పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారి లో బాగిర్తి పేట ఆర్చి వద్ద కారును బస్సు ఢీకొట్టడంతో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానిక పోలీసుల కథనం ప్రకారం పరకాల నుండి భూపాలపల్లి వెళుతున్న కారులో ఇద్దరు మహిళలు ప్రయాణిస్తున్నారు. అదే సమయంలో భూపాలపల్లి నుండి పరకాలకు వస్తున్న ఆర్టిసి బస్సు అదుపుతప్పి బాగిర్తిపేట ఆర్చి వద్ద కారు ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న ఆర్టీవో ఎంప్లాయ్ భూక్య రజిత మరియు వారి అక్క లక్ష్మి కి తీవ్ర గాయాలు అయ్యాయి కాగా కారు పూర్తిగా నుజ్జు నుజ్జాయింది ఈ విషయం తెలుసుకున్న రేగొండ ఎస్సై దాసరి సుధాకర్ సంఘటన స్థలానికి చేరుకొని కారులో నుండి వారిని బయటికి తీసి 108 అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వాహనాలను పోలీస్ స్టేషన్ తరలించినట్లు ఆయన తెలిపారు.

# సాదా బైనామా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**



లక్సెట్టిపేట జూన్11, (విజన్ ఆంధ్ర ) : సాదా బైనామా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేసి, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్సెట్టిపేట మండలాలలోని తహసిల్దార్ కార్యాలయాలను సందర్శించి సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ.. సాదా బైనామా దరఖాస్తుల పరిష్కరణలో భాగంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి భూభారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, విరాసత్ తదితర సేవల ద్వారా నిబంధనల ప్రకారం భూ సంబంధిత సేవలను వేగవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 25వ తేదీ నుంచి కార్యక్రమం నిర్వహించనున్న దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సక్రమంగా నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని, సూపర్వైజర్లు, ఎ ఈ ఆర్ ఓ లు పనుల పురోగతిని పరిశీలించాలని తెలిపారు. ఈ క్రమంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, సర్టిఫికెట్లను నిబంధనలకు లోబడి నిర్దీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని యువ ట్రాక్టర్ డ్రైవర్ మృతి





బెల్లంపల్లి జూన్ 11 విజన్ ఆంధ్ర : తాండూర్ మండలం బోయపల్లి బోర్డు గ్రామ శివారులో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ ముస్కి రాజశేఖర్ (19) మృతి చెందాడు. బుధవారం అర్ధరాత్రి ఆసిఫాబాద్ వైపు నుంచి వచ్చిన లారీ రెండు ట్రాక్టర్లను వెనుక నుంచి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడిన రాజశేఖర్‌ను బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తండ్రి రాజలింగు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రసాద్‌రావు తెలిపారు.

## బోధన్ మధుమలాంచ జూనియర్ కళాశాలకు సొంత భవన నిర్మించాలి...

**- విద్యార్థి సంఘ జేఏసీ నాయకులు వినతిపత్రం..**

బోధన్, జూన్ 11 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పాత భవనంలో కొనసాగుతున్న మధుమలాంచ జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని బోధన్ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బోధన్ ఆర్డీవో విజయకుమారి కి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన బోధన్ మదమలాంచ జూనియర్ కళాశాలకు సొంత భవనం లేక శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనంలో కొనసాగుతుందని వెంటనే ప్రత్యేకంగా సొంత భవనం నిర్మించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పేద విద్యార్థులు చదువుకుంటున్న కళాశాలకు ప్రభుత్వం వెంటనే ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించి నిర్మించాలని కోరారు. అదేవిధంగా బోధన్ లో ఎస్టీ బాలుర కళాశాల హాస్టల్ లేదని వెంటనే మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు గౌతమ్, నాగరాజు, సంజయ్ శ్రీకాంత్, రాజన్న లు పాల్గొన్నారు.



# హుస్నాబాద్ రేణుక ఎల్లమ్మ జాతర హుండీ లెక్కింపు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 10 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ జాతర హుండీలను గురువారం రోజున ఆలయ అధికారుల సమక్షంలో ఆలయ ముఖ మండపంలో లెక్కించారు. ఈ సందర్భంగా జాతర ఆదాయం మొత్తం ఆదాయం పదిలక్షల అరవై మూడు వేల పదకొండు రూపాయలు నగదు రూపంలో మిశ్రమ బంగారం రాళ్లతో కలిపి 11 గ్రాముల680 మిల్లి గ్రాములు మిశ్రమ వెండి 602 గ్రాములు వచ్చిందని పాలయ ఈవో పి కిషన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులుగా వి.శ్రీనివాస్, జాతర ఉత్సవ కమిటీ సభ్యులు, గోమాత సేవ పరిషత్ అలివేలు మంగ సేవాసమితి, మార్కండేయ పద్మావతి సేవాసమితి, దేవాలయ అర్చక సిబ్బంది, పొట్లపల్లి దేవాలయ అర్చక సిబ్బంది, శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ అర్చక సిబ్బంది, గౌడ సంఘం నాయకులు భక్తులు పాల్గొన్నారు. గురువారం జరుగవలసిన పది మాసాల వేలం టెంకాయలు పూజా సామాగ్రి అమ్ముకునే హక్కు విశ్రమ బియ్యం వస్త్రములు పచ్చి ఎండు కొబ్బరి పోగు చేసుకునే హక్కు వేలం డిపాజిట్ దారులు లేకపోవడంతో వాయిదా వేశారు. తిరిగి వేలం నిర్వహించబడునని ఈఓ తెలిపారు.



# డ్రైనేజీ ఓవర్‌ఫ్లోతో మహానగర్ కాలనీ అతలాకుతలం

**- ఐదు రోజులుగా మురుగునీటితో నిండిన వీధులు**

**- దేవాలయం ముందూ పారుతున్న డ్రైనేజీ నీరు**

**- ఇళ్ల ముందు వరకూ చేరిన మురుగు.. ప్రజల అవస్థలు**

**- ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీ వాసుల డిమాండ్**

జీడిమెట్ల, జూన్ 11 (విజన్ ఆంధ్ర) : జీడిమెట్ల 132వ డివిజన్ పరిధిలోని మహానగర్ కాలనీలో గత ఐదు రోజులుగా డ్రైనేజీ సమస్య తీవ్రరూపం దాల్చింది. డ్రైనేజీ పైపులు ఓవర్‌ఫ్లో అవడంతో కాలనీలోని ప్రధాన రహదారులు, అంతర్గత వీధులు మురుగునీటితో నిండిపోయాయి. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలోని దేవాలయం ముందు కూడా మురుగునీరు ప్రవహిస్తుండటంతో భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇళ్ల ముందు వరకూ మురుగునీరు చేరడంతో ప్రజలు బయటకు రావడానికే కష్టపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దుర్వాసన, దోమల వ్యాప్తి కారణంగా అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఫోన్ ద్వారా సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. సమస్య రోజు రోజుకూ తీవ్రమవుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహానగర్ కాలనీ అధ్యక్షుడు కుమార్ మాట్లాడుతూ, ప్రజారోగ్యానికి ముప్పుగా మారిన డ్రైనేజీ



సమస్యను అధికారులు అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. తాత్కాలిక చర్యలకే పరిమితం కాకుండా శాశ్వత పరిష్కారం చూపి కాలనీవాసులకు ఉపశమనం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ వ్యవస్థను మరమ్మతు చేసి, కాలనీలో పారిశుధ్య పరిస్థితులను మెరుగుపర్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరిస్తారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.



## "యువత విదేశీ భాషలపై పట్టు సాధించాలి"

**- మంత్రి వివేక్,ఎంపీ వంశీకృష్ణ**

మందమర్రి, జూన్ 11 (విజన్ ఆంధ్ర) : విదేశీ భాషలపై నేటి యువత పట్టు సాధించాలని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. గురువారం మందమర్రిలో టామ్ కామ్ ఆధ్వర్యంలో,సింగరేణి సంస్థ సహకారంతో నిర్వహిస్తున్న జర్మనీ భాష శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్,రాష్ట్ర రైతు సమితి చైర్మన్ అవినాష్,మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణతో కలిసి సందర్శించారు. మంచి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పుట్ట మధుకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం



**- బీఆర్ఎస్ నేతల హెచ్చరిక**

ముత్తారం,జూన్ 11(విజన్ ఆంధ్ర) : మంథని మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధుకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ముత్తారం మండల బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు చేస్తున్న విమర్శలు హాస్యాస్పదంగా ఉన్నాయని విమర్శించారు.అడవిశ్రీరాంపూర్ గ్రామంలో జరిగిన ఆత్మహత్య ఘటనకు సంబంధించి బాధిత కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇప్పించేలా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మధ్యవర్తిత్వం వహించి బాండ్ పేపర్‌పై ఒప్పందం కుదిర్చిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.ప్రజలను మోసం చేసిన వారు పుట్ట మధుకర్ వంటి ప్రజానాయకుడిపై విమర్శలు చేయడం తగదన్నారు.బీఆర్ఎస్ నాయకుడు పూదరి సత్యనారాయణ గౌడ్‌పై నమోదైన కేసు పూర్తిగా రాజకీయ కుట్రలో భాగమేనని ఆరోపించారు.అధికార పార్టీని ప్రశ్నించే గొంతులను అణచివేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు.మంథని నియోజకవర్గంలో దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న నాయకులు చేయలేని అభివృద్ధిని పుట్ట మధుకర్ తన హయాంలో సాధించారని పేర్కొన్నారు.అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలిచే నాయకుడు పుట్ట మధుకర్ అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఆయనను కంటికి రెప్పలా కాపాడుకుంటారని, రానున్న ఎన్నికల్లో ఆయన విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి,దళిత నాయకుడు ఊట్ల శ్రీనివాస్,ముత్తారం సర్పంచ్ సుదాడి రవీందర్ రావు,మాజీ పిఏసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ సర్పంచ్ నూనె కుమార్,పోతుపెద్ది రమణారెడ్డి,నాంసాని సమ్మయ్య,కురాకుల ఓదెలు,గట్టు రమేష్,చల్ల సమ్మయ్య,గాదం స్రవంతి శ్రీనివాస్,అలువోజు రవీందర్,గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల తొలగింపునకు కుట్ర:

**- ఎంపీ వంశీకృష్ణ**

బెల్లంపల్లి, జూన్ 11 విజన్ ఆంధ్ర : ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్ల జాబితాల నుంచి ఓటర్లను తొలగించి ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే కుట్ర జరుగుతోందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆరోపించారు.

బెల్లంపల్లి మండలం కన్నాల ఆర్‌పీ గార్డెన్స్‌లో గురువారం నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా బూత్ స్థాయి సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మరింత బలోపేతం చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చినట్లు తెలిపారు.

బీజేపీ ఎస్ఐఆర్ పేరుతో ముసుగు వేసుకుని ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు.

కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్న ఓటర్లను జాబితాల నుంచి తొలగించి ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందాలని కుట్ర జరుగుతోందన్నారు. ఓటర్ల హక్కులను హరించే చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు.

పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ పలుమార్లు 'ఓటు చోరీ' అంశంపై నిరసనలు చేపట్టిందని గుర్తుచేశారు. రాజ్యసభ ఎన్నికల్లో మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను రద్దు చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. అదే సమయంలో బీజేపీ నాయకుడు పట్నాకర్ నామినేషన్ పత్రాల్లో లోపాలు ఉన్నప్పటికీ అదనంగా 24 గంటల గడువు ఇవ్వడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.

దేశంలో ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని, ఎన్నికల ముందు ఓటర్ల జాబితాల్లో మార్పులు చేసి రాజకీయ ప్రయోజనాలు పొందే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆ హామీని అమలు చేయడంలో విఫలమైందని, దీంతో యువత నిరాశకు గురైందని అన్నారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి రక్షణ కవచమని, ప్రతి భారతీయుడు రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించి పరిరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, రాష్ట్ర రైతు సమితి చైర్మన్ అవినాష్, మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి, మున్సిపల్ కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 11, (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని వెంకటాద్రిపేట ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య అన్నారు. గురువారం చిల్పూరు మండలంలోని వెంకటాద్రిపేటలో బడిబాట నిర్వహించారు. గ్రామంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ర్యాలీ నిర్వహించి విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన ఉచిత విద్య, పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్యా బోధన వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు, పాటలు, సాంస్కృతిక



కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వెంకటయ్య, మంజుల, కాత్యాయని, స్వరూప, రేఖ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.